4 పేజీలు 7 నయా పైసలు ANDHRA JANATHA HYDERABAD REGD. NO. H. 634

24 సం॥ల అనుభవము, వేలకొలది కేసులు బాగుచేసినాము
వరి బీజము (బుడ్డ)
ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
రే అండ్ కో (రిజిష్టర్డ్)
హెడ్ ఆఫీసు, గౌలిగూడ, నయా బస్ డిపో ఎదుట,
హైదరాబాద్ ఆం॥ ప్ర॥ రాజధాని,
బ్రాంచి:- గాంధీనగరం, తాలూకా ఆఫీసు ఎదుట, విజయవాడ-2.
(Khan & Sons)

ఆంధ్రజనత

హైద్రాబాద్, సోమవారం 23-11-1959 సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం సంపుటి 5 సంచిక 146

సరి కొత్త రకాలలోను, డిజైన్లలోను, రంగులలోను,
కాశ్మీర్ సిల్కు — బొరంగాబాద్ సిల్కు
చీరలు
భారీ ఎత్తున ఇప్పుడే వచ్చినవి
మీకు కావలసిన వాటిని వెంటనే తీసుకోండి
అక్బర్ బ్రదర్స్
ఆబిడ్ రోడ్, హైదరాబాద్, ఫోన్ : 5218
(Khan & Sons)

దేశంలో భారీ పరిశ్రమల నిర్మాణం అత్యవసరం

సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థను స్థాపించటానికి మార్గాంతరం లేదని ప్రధాని శ్రీ నెహ్రూ ప్రకటన

విదేశ సహాయాన్ని అర్థించాలనే మనస్తత్వం తగదని హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబర్ 22

దేశంలో భారీ పరిశ్రమల నిర్మాణానికి దృఢమైన ప్రణాళికలు వేయటం అత్యవసరమన్న విషయం, చైనా సరిహద్దు దాడుల ప్రమాదం వల్ల మరింత స్పష్టమౌతున్నదని ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడ అన్నారు.

ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ ఐదవ రాజకీయ మహా సభలో ప్రసంగించిన సందర్భంగా శ్రీ నెహ్రూ పై విధంగా అన్నారు

దేశరక్షణకుగాను నవీన ఆయుధాల కోసం విదేశాలను అర్థించాలనే మనస్తత్వం తగదని శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

ఇండియా పైకంగా బలహీనమైన దేశం కాదనీ, దేశభద్రతకు వాస్తవ ప్రమాదాన్ని ఎదుర్కొనటానికి సిద్ధంగా ఉన్నదనీ శ్రీ నెహ్రూ అన్నారు భారీ పరిశ్రమలతోస్థిరమైన ఆర్థిక వ్యవస్థలేని పక్షంలో ప్రపంచంలో ఎంత సమర్థవంతమైన సైన్యమైనా విచ్ఛిన్నం కాగలదని ఆయన అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "యూరప్, అమెరికాదేశాలనుండి ఆయుధాలను తెచ్చుకోవటంలో చాలా ప్రమాదాలు ఉన్నాయి. ఎందుకంటే ఆయుధాలను సప్లయి చేసే "ఆయుధ సార్వభౌములు" ఏదేవో పరతులు విధిస్తారు. ఇష్టం వచ్చిన ధరలు రాబట్టుకుంటారు. ఈ ఆయుధ సార్వభౌములు విధించేషరతులవల్లఒక్కొక్కసారి ఆయుధాలను పొందే దేశాలకు పీకల మీదకు రావటం అందరికీ తెలిసిన విషయమే. ఇవన్నీ చూస్తే ఇక ఎంత మాత్రం జాగు చెయ్యకుండా మనం స్వశక్తి పై ఆధార పడాలన్న విషయం స్పష్టమౌతుంది. మనం భారీ పరిశ్రమలను నిర్మించుకొంటేనే ఇది సాధ్యమౌతుంది.

"భారీ పరిశ్రమలకు దృఢమైనపునాదులు పడని పక్షంలో దేశంలో దారిద్ర్య నిర్మూలనంజరగదు. భారీ పరిశ్రమలను అభివృద్ధి చేస్తేనే దేశ సంపద పెంపొందుతుంది. అంటే లఘు పరిశ్రమలను, గృహ పరిశ్రమలను నిర్లక్ష్యం చేయాలని అర్థం కాదు వాటికి తగిన స్థానం వాటికి ఉంటుంది వాటికి కూడా తగిన స్థానం ఉంటుంది.'

భారీ పరిశ్రమల స్థాపన అత్యంత అవసరమని శ్రీ నెహ్రూ పదే పదే ఉద్ఘాటించారు. ప్రథమ, పంచవర్ష ప్రణాళికా కాలంలోనే ఒకటి, రెండు ఉక్కు కర్మాగారాలను నిర్మించక పోవటం దారుణమైన పొరపాటని ఆయన అన్నారు

పరిశ్రమల విషయంలో స్వతంత్ర పార్టీ ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

చాలా మంది మేధావులు సైతం భారీ పరిశ్రమల ప్రాముఖ్యాన్ని గుర్తించక పోవటం వల్ల తాను ఈ విషయాన్ని ఇంత గట్టిగా పొక్కి చెప్పవలసి వస్తున్నదని ఆయన అన్నారు భారీ పరిశ్రమలకు ప్రాముఖ్యం ఇవ్వాలనే విషయం స్వతంత్ర పార్టీకి చిరాకు కలిగించటం ఆశ్చర్యకరమని ఆయన అన్నారు పార్టీ విభేదాలను పురస్కరించుకుని తాను అలా అనటం లేదనీ, స్వతంత్ర పార్టీకి ఎంతమాత్రం విలువ లేదనీ, పైగా

(మిగతా 4వ పేజీలో)

సరిహద్దు నిర్ణయానికి చైనా సులభంగా అంగీకరించదు

నేపాల్ మంత్రి అభిప్రాయం

భాట్మండు, నవంబర్ 22

చైనా ఏ ఇతర దేశంతోనూ అంత సులభంగా తన సరిహద్దులను నిర్ణయించుకోగలదని తాను అనుకోవటం లేదని ఇటీవలే పెకింగ్ నుంచి తిరిగి వచ్చిన నేపాల్ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ తులసిగిరి నిన్నటిదినం ఇక్కడ ఒక సమావేశంలో అన్నారు.

పెకింగ్ లో తాను చైనీస్ నాయకులతో అనేక సమస్యలపై చర్చలు జరిపానని, అందులో కొన్ని సరిహద్దు వివాదాల విషయాలు కూడా ఉన్నాయనీ ఆయన అన్నారు.

సరిహద్దుల విషయంలో ప్రభుత్వ స్థాయిలో చర్చలు సాగించాలని చైనీస్ నాయకులు అంగీకరించినట్టు ఆయన వెల్లడించారు.

భారత, చైనా దేశాల మధ్య ఉత్పన్నించిన వివాదాల దృష్ట్యా టిబెట్, నేపాల్ సరిహద్దులను ఖచ్చితంగా నిర్ణయించాలని చైనీస్ నాయకులను కోరానని, ఇండియా, చైనా దేశాలతో నేపాల్ స్నేహ సంబంధాల దృష్ట్యా నేపాల్ గూడా సహజంగా సరిహద్దు వివాదం విషయం పట్టించు కొంటున్నదని చైనీస్ నాయకులకు తెలియ జేసానని ఆయన అన్నారు

భారత దేశంతో సరిహద్దు వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని చైనా కోరుతున్నట్టు తనకు అభిప్రాయం ఏర్పడినదని ఆయన అన్నారు.

ఇండియా, చైనా వివాదంలో నేపాల్ మధ్యవర్తిత్వం వహిస్తుందని తానెన్నడూ అనలేదనీ, పత్రికలలో వార్తను పురస్కరించుకుని శ్రీ నెహ్రూ ఈ విషయమై ఇటీవల చేసిన ప్రస్తావన తనకు బాధ కలిగించినదనీ ఆయన అన్నారు.

దక్షిణ దిశనుంచి నేపాల్‌కు ఎట్టి ప్రమాదం లేదని ఇండియాతో ఇప్పుగలననీ, అయితే, ఉత్తరదిశనుంచి ప్రమాదం లేదని చెప్పటానికి అవకాశం లేదని ఆయన అన్నారు.

విద్యావంతులు అధికులమని విర్రవీగటం తగదు

ప్రధాని నెహ్రూ హితవు

న్యూఢిల్లీ, నవంబర్ 22

సంఘంలో ఉన్నత స్థానాన్ని ఆక్రమించుకుని, శరీర కష్టం చేసే వారిని తక్కువ స్థితిలో ఉన్నట్టుగా చూసే విద్యావంతులను ప్రధాని నెహ్రూ నేడు విమర్శించారు.

విద్యావంతులంతా మాటలు మట్టుకు చెప్పటం, పని పాట్లను విద్యాహీనులకు పుతమాయించటం చూస్తే ఆందోళన కరంగా ఉన్నదని ఆయన అన్నారు.

"కొద్ది పుస్తకాలు చదివిన మరుక్షణం ప్రతి వాడూ ఇతరులకు బోధించటమే తన పని అనుకోవటం, అసలు పనులను చేయక పోవటం జరుగుతున్నది ఇది చాలా ప్రమాదకరమైన ధోరణి ఎలాగైనా దీనిని అంత మొందించటం అవసరం." అని శ్రీ నెహ్రూ అన్నారు.

గ్రామీణ ఉద్యోగాలలో శిక్షణ ఇవ్వటానికిగాను కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ వెలకొల్పిన పన్నెండు సంస్థలలో ఒకటైన జామియా గ్రామీణ సంస్థకు స్నాతకోపన్యాసంలో శ్రీ నెహ్రూ పై విధంగా అన్నారు.

గ్రామీణ ప్రాంతీయులైన 20 మందికి శ్రీ నెహ్రూ డిప్లొమాలు ప్రదానం చేసారు.

ఆంగ్ల విద్యా విధానం వల్ల దేశంలో ఎన్నో సత్ఫలితాలు కలిగినా, విద్యావంతులు తాము ఉన్నత దుస్థలమని భ్రమ పడటమనే ఒక నష్టం జరిగినదని ఆయన అన్నారు.

"విద్యావంతులు తాము అధికులమని భావించటంవల్ల ప్రజలలో ఒక వర్గం అభివృద్ధిమట్టుకే జరుగుతున్నది ఈ సమస్య ఎంత ముఖ్యమంటే ఒక్కొక్కసారి విద్యా సంస్థలన్నింటినీ ఆధ్యాత్మభావం నశించే వరకు మూసివేస్తే బాగుంటుందనిపిస్తుంది." అని ఆయన అన్నారు.

ఆల్జీరియా సమస్యపై సకల పక్ష చర్చలు

ఎమ్.ఎన్.ఎ. సూచన

పారిస్, నవంబర్ 21

ఆల్జీరియా జాతీయోద్యమ సంస్థ. జాతీయ విమోచన సమితి, ఫ్రెంచి ప్రభుత్వ ప్రతినిధులు సమావేశమై ఆల్జీరియాలో పోరాట విరమణ విషయాన్ని చర్చించాలని జాతీయ విమోచన సమితి (ఎఫ్ ఎల్.ఎన్.) కు పోటీ సంస్థ అయిన ఆల్జీరియా జాతీయోద్యమ సంస్థ (ఎమ్.ఎన్.ఎ.) నేడు సూచించినది.

ఫ్రాన్స్‌లో చర్చలు జరిపే నిమిత్తం ప్రతినిధి వర్గం సభ్యుల పేర్లను ఆల్జీరియా తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించటం పట్ల ఎమ్.ఎన్.ఎ. హర్షం ప్రకటించినది.

ఆల్జీరియా తాత్కాలిక ప్రభుత్వం చర్య వల్ల ఆల్జీరియా ప్రజల వాంఛ యీడేరే సమయం ఆసన్నమైనదని ఎమ్.ఎన్.ఎ. ప్రకటించినది.

పరీక్షా ఫలితాలు

ఉస్మానియా యూనివర్సిటీ ప్రీ యూనివర్సిటీ, ఇంటర్, సైన్స్, ఆర్ట్స్ కామర్స్ పరీక్షా ఫలితాలు 4వ పేజీలో చూడండి.

యువకులకు సైనిక శిక్షణ

ముఖ్య మంత్రి సంజీవరెడ్డి సూచన

హైద్రాబాద్, నవంబర్ 22

మాతృదేశంపై విదేశీయులు దాడి చేసినపుడు జాతి మొత్తంగా దేశ రక్షణకు నడుం బిగించాలని కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నిక కానున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేటి రాత్రి ఆలిండియా రేడియో హైద్రాబాద్ కేంద్రం నుంచి ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

బలవంతమైన పొరుగు దేశ మొకటి బలప్రదర్శనకు దిగి, మన సరిహద్దులను సమీపిస్తున్నది

ఈ సమయంలో యితరుల సహాయం అర్థించలా? మనకు ఎదుర్కొనే శక్తి లేదా? అని ప్రశ్నించి, ఎలాంటి పరిస్థితి చైనా జయప్రదంగా ఎదుర్కొగల శక్తి మనకు ఉన్నదనీ, దేశరక్షణ దీక్షతో ప్రజలంతా నడుం బిగించాలనీ వారు ఉద్బోధించారు.

"ఒకరి భూమి మనకు ఒక్క అంగుళం కూడా వద్దు. మన భూమిని ఒక్క అంగుళంకూడా ఎవ్వరికీ వదిలేదిలేదు" అని వారు ఉద్ఘాటించారు.

భారత దేశంలాంటి దేశం సుశిక్షితులైన సైనికులను, కుప్పతిప్పలుగా ఆయుధాలనూ పెద్ద ఎత్తున ఎల్లకాలం నిల్వచుంచుకో లేదు. అందువల్ల సైనిక శిక్షణ పొంది, ఎప్పుడు పిలిస్తే అప్పుడు రంగంలోకి దూకడానికి సిద్ధంగావుండే కార్యదక్షులైన యువకులతో కూడిన ప్రాంతీయ రక్షణ దళాలు మనదేశంలో విస్తారంగా వ్యాపింపజేయడం అవసరమనీ వారు ప్రసంగించారు.

ఆల్జీరియన్ ఖైదీల నిరాహార దీక్ష

లియోన్, నవంబర్ 21

జాతీయ విముక్తి సమితి సభ్యులైన వందలాది ఆల్జీరియన్ ఖైదీలు ఇక్కడ సెయింట్ పాల్ ఖైదులో నిరవధికంగా నిరాహార దీక్షను ప్రారంభించినట్టు నేడు ఇక్కడ న్యాయశాఖ వర్గాల వారు వెల్లడించారు.

వార్డర్లు అమానుషంగా ప్రవర్తిస్తున్నారనీ, వైద్య శాఖాధికారులు నిర్లక్ష్యంగా చూస్తున్నారనీ, ఖైదీలు ఫిర్యాదు చేసినట్టు పై వర్గాల ద్వారా తెలిసినది.

కేరళ హరిజన సంక్షేమ శాఖలో కమ్యూనిస్టులు

త్రివేంద్రం, నవంబర్ 21

హరిజన సంక్షేమ శాఖ వ్యవహారాలపై విచారణ జరిపిన రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. జి. మీనన్ ఆ శాఖలో కొన్ని లోపాలు ఉన్నట్టు తెలియజేసారని కేరళ గవర్నర్ సలహాదారు శ్రీ పి. వి. ఆర్. రావు నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

రాష్ట్రహరిజన శాఖలో ఒక అధికారి కేవలం రాజకీయ కార్యకలాపాలు సాగిస్తున్నట్టు సాక్ష్యం దొరికినదనీ, ఆ అధికారిపై అధికారిక విచారణ జరపించటానికి ఉత్తర్వులు ఇవ్వబడ్డాయనీ కూడా శ్రీ రావు వెల్లడించారు.

(పూర్వ కమ్యూనిస్టు ప్రభుత్వం ప్రచార అధికారులను రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకున్నట్టు కొన్ని ఆరోపణలు చేయబడిన మీదట పై విచారణ జరిగినది.)

లారీ ప్రమాదంలో 13 మంది పిల్లల మరణం

మొంబాసా, నవంబర్ 21

మొంబాసా నుండి ఒక ఆటల సమావేశం నుండి లారీలో తిరిగి వెళ్తుండగా, ఎదురుగా వస్తూన్న లారీ ఢీకొన్నది. ఈ ప్రమాదంలో 13 మంది పిల్లలు మరణించారు. 21 మందికి దెబ్బలుతగిలాయి.

'నిర్మాణాత్మకం, హేతుబద్ధం'

ప్రధాని నెహ్రూ ప్రతిపాదనలకు న్యూయార్క్ టైమ్స్ సమర్థన

న్యూయార్క్, నవంబర్ 22

భారత చైనా సరిహద్దు వివాదంపై చైనాకు ప్రధాని నెహ్రూ ఇటీవల పంపిన సమాధానం "నిర్మాణాత్మకంగాను, హేతుబద్ధంగాను" ఉన్నదని "న్యూయార్క్‌టైమ్స్" పత్రిక నేడు వ్రాసినది.

ఆ ప్రతిపాదనలను చౌ ఎన్ లై తిరస్కరించినట్టయితే చైనా నిజస్వరూపాన్ని మరోసారి బయటపెట్టినట్టవుతుందని కూడా వ్రాసినది.

ఇండియా,చైనా వివాదంపై పత్రిక నేడు ఒక సంపాదకీయం వ్రాసినది. చైనా శాంతినే కోరుతున్నట్టయితే నెహ్రూ ప్రతిపాదనలను అంగీకరించటం ఉభయ దేశాల మధ్య సంబంధాలను బాగు పరచే ప్రయత్నంలో గొప్ప ముందడుగు కాగలదని వ్రాసినది.

ఈ నెలారంభంలో చౌ ఎన్-లై చేసిన 25 మైళ్ళ నిస్సైన్యీకృత మండల ప్రతిపాదన బహిరంగ వలలాటిదని పత్రిక వ్రాసినది.

అయితే ఈ వల నిజస్వరూపం భారత దేశంలో అందరికీ బాగా తెలిసినదే అని కూడా వ్రాసినది.

న్యాయమైన కోర్కె

మరోపత్రిక "న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్" భారత భూభాగం నుంచి చైనీస్ సేనలన్నీ విరమించాలని ప్రధాని నెహ్రూ విధించిన షరతు కనీస న్యాయమైన కోర్కె అని వ్రాసినది.

పెకింగ్ పత్రికల వక్రదృష్టి

పెకింగ్, నవంబర్ 21

ఇండియా - చైనా సరిహద్దు వివాదంపై ఇండియా అభిప్రాయాలు "ఏకపక్షంగా" ఉన్నాయని పెకింగ్ పత్రికలు నేడు ప్రచురించినవి.

నిస్సైన్యీకృత మండలం ఏర్పరచాలనీ, ఉభయ ప్రధానులు త్వరలో చర్చలు జరపాలనీ చౌ-ఎన్-లై ఇటీవల చేసిన ప్రతిపాదనను కొన్ని భారత పత్రికలు కొంత వరకు సమర్థించాయని నవచైనా వార్తా సంస్థ పంపిన వార్తను పెకింగ్ దిన పత్రికలన్నీ ప్రచురించాయి.

సింహళ ఆర్థిక మంత్రి రాజీనామా

బండారనాయకే హత్యను పురస్కరించుకొని విమర్శలు మితిమీరిన ఫలితం

కొలంబో, నవంబర్ 22

సింహళ ఆర్థిక మంత్రి శ్రీ స్టాన్లీ డిజోయ్‌సా తమ పదవికి ఈ రోజున రాజీనామా ఇచ్చారు.

శ్రీ డిజోయ్‌సాను మంత్రి పదవిలో నుంచి తొలగించాలని ఇటీవల సిలోన్‌లో తీవ్ర ఉద్యమం బయల్దేరటం, కొందరు మంత్రులు సైతం ఆయన మంత్రి వర్గంలో నుంచి తప్పుకోవాలని పట్టుదల వహించటం పాఠకులకు విదితమే.

బండారనాయకే హత్య కేసు దర్యాప్తుల సందర్భంగా ఈయన అన్న డికిడిజోయ్‌సా అరెస్టు చేయబడిన మీదట ఈయనకు వ్యతిరేకంగా సాగుతున్న ఉద్యమం మరీ తీవ్ర స్వరూపం ధరించినది.

ఇటీవల ఆర్థిక మంత్రి విదేశాలలో ఉన్న సమయంలో తాత్కాలిక ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఎం. ఎం. ముస్తఫా వెంటనే ఆర్థిక మంత్రిగా నియమించబడ్డారు. అప్పటి కప్పుడు ఆయన ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలను స్వీకరించారు.

తన రాజీనామా పత్రంలో శ్రీ జోయ్‌సా ఇక ముందు కూడా తాను దహనాయకే మంత్రి వర్గాన్ని బలపరుస్తూనే ఉంటానని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ నుంచి యతి రాజారావు బహిష్కరణ

హైద్రాబాద్, నవంబర్ 22

వరంగల్ జిల్లా కాంగ్రెస్ మాజీఅధ్యక్షుడుశ్రీయతి రాజారావుఇటీవలపంచాయతీ ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీతో చేతులు కలిపి నందుకు గాను ఆయనను మూడేళ్ళ పాటు పార్టీ నుంచి బహిష్కరిస్తూ నిన్నటి దినం ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం నిర్ణయించినది.

ఇందిరా గాంధీ

బొంబాయి, నవంబర్ 22

కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధీ నేటి రాత్రి ఢిల్లీ నుంచి ఇక్కడకు వచ్చారు

ఉపగ్రహ భాగం కోసం అమెరికన్ విమానాల గాలింపు

వాషింగ్టన్, నవంబర్ 21

నిన్న ప్రయోగించబడిన ఎనిమిదవ ఉప డిస్కవరర్ ఉపగ్రహం నుంచి విడిపోయిన భాగం కోసం అమెరికా ఎయిర్ ఫోర్స్ విమానాలు జరిపిన గాలింపు విఫలమైనది.

పసిఫిక్ సముద్ర ప్రాంతంలో ఉపగ్రహ భాగం కోసం వేకలు వెతకటం ప్రారంభించినట్టు వైమానిక శాఖ ప్రకటించినది.

వివిధ పరికరాలతో, 300 పౌన్లు బరువుగల ఉపగ్రహ భాగం 80 అడుగుల గాలి గొడుగు (పారాచూట్) ద్వారా క్రిందకు దిగుతుందని ఆశించారు.

డిస్కవరర్ ఉపగ్రహ భాగం అలాస్కా సమీపంలో విడిపోయినట్టు సూచనలు కనిపిస్తున్నాయని వైమానిక శాఖ ప్రతినిధి ఒకరు అన్నారు.

ఉపగ్రహప్రయోగంజరిగిన26గంటల ద్వారా పై విషయం తెలిసింది.

దురాక్రమణను ప్రతిఘటించటానికి చర్యలు

మీనన్ ప్రకటన

బొంబాయి, నవంబర్ 22

ఇండియా-చైనా సరిహద్దులలో దురాక్రమణను ప్రతిఘటించటానికి ప్రభుత్వం తగిన ఏర్పాట్లను చేసినదని కేంద్ర రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడు ఇక్కడ ప్రకటించారు

బొంబాయి ప్రాంతీయ కాంగ్రెస్ ఏర్పాటుచేసిన ఒక బహిరంగ సభలో శ్రీ మీనన్ పై విధంగా ప్రకటించారు.

"ప్రతిరక్షణ చర్యా కూడా విజయవంతమౌతుందని ఎవరూ చెప్పలేరు. రక్షణకు సంబంధించిన వివరాలన్నీ ఇక్కడ చర్చించ లేను. మనకు ఉన్న దంతా రక్షణ చర్యలకోసం వినియోగించాము నేను చెప్పగలిగినదంతా ఇంతే" అని కూడా శ్రీ మీనన్ అన్నారు.

కేరళలో కాంగ్రెస్ ఎన్నికల పథకాలు

శ్రీమతి సుచేతా కృపలానీ ప్రకటన

మధుర, నవంబర్ 21

కేరళలో కాంగ్రెస్ ఎన్నికల పథకాలు రెండు, మూడురోజులలో సిద్ధం కాగలవని శ్రీమతి సుచేతా కృపలానీ ఇక్కడ అన్నారు.

ఢిల్లీ నుంచి త్రివేంద్రం వెడుతూ శ్రీమతికృపలానీ, శ్రీ దేబర్ ఇక్కడకు వచ్చారు

రివల్యూషనరీ సోషలిస్టు పార్టీతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల పొత్తుల విషయాన్ని చర్చించగలమని శ్రీ దేబర్ ఒక ప్రశ్నకు సమాధానంలో తెలియజేసారు.

కేరళలో ఎన్నిక సన్నాహాల నిర్వహణకుగాను ఎ.ఐ.సి.సి. నియమించిన గుజరాత్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ మనూభాయ్ పటేల్ కూడా శ్రీ దేబర్ వెంట త్రివేంద్రం వెడుతున్నారు.

చైనా నిజ స్వరూపం

ఇప్పటికీ గుర్తించకపోవటం దురదృష్టకరమని అశోక్ మెహతా ప్రకటన

మధుర, నవంబర్ 22

చైనావల్ల ఇండియారు కలిగే ప్రమాదాన్ని ఇప్పటికీ చైనా పూర్తిగా గ్రహించకపోవటం చైనా ప్రవర్తనా ధోరణిని భారత ప్రజలకు సరిగా తెలియజెప్పకపోవటం దురదృష్టకరమని ప్రజా సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు అశోక్ మెహతా నేడిక్కడ అన్నారు.

త్రివేంద్రంకు వెడుతూ ఇక్కడికి వచ్చిన శ్రీ మెహతా విలేఖరులతో ముచ్చటిస్తూ ఇంతవరకు చైనా ఆక్సాయిచిన్ ప్రాంతం, ఖుర్నక్ కోట, ముండల్, స్పంగూర్, ఖంజిమేన్, లాంగ్జూ, స్పితిప్రాంతం, పిప్కి కనుమ, నిలాంగ్-జాదాంగ్ ప్రాంతం, సంగ్చా, లాప్థాల్, డిచులోయ ప్రాంతాలపై దురాక్రమణ జరిపినదని ఇండియా తెల్పిన ఆక్షేపణలలో ఒక్కటైనా అంగీకరించ బడలేదనీ, ఒక్కచోటైనా ఇండియాకు అనుకూలంగా చైనా తన వైఖరిని మార్చుకొన్న చోటు లేదని అన్నారు.

భారత సరిహద్దు రేఖ ఖచ్చితంగా నిర్ణయించబడకుండా, అనుమానాస్పదంగా, ఎటూ తేలకుండా ఉండాలని, అలాగైతే అవసరమనుకొన్నప్పుడు దానిని ముందుకు తోసుకో వచ్చునని చైనా అభిప్రాయం

(మిగతా 4వ పేజీలో)

"చైనాపై విమర్శలు ఎన్నికల ప్రచారం అనటం అర్థరహితం"

త్రివేంద్రం, నవంబర్ 22

ఇండియా-చైనా సరిహద్దు సంఘర్షణలను తమ పార్టీ కేరళలో ఎన్నికల ప్రయోజనాలకు వినియోగించుకొంటున్నదని అనటం "అర్థరహితం" అని ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా నేడిక్కడ అన్నారు.

శ్రీ మెహతా నేడు ఇక్కడికి వచ్చారు కేరళలో ఎన్నికల ప్రయోజనాల నిమిత్తం ప్రజా సోషలిస్టులు చైనాను దురాక్రమణదారు అని నిందిస్తున్నారని పెకింగ్ పత్రికలుచేసిన ప్రకటనలపై వ్యాఖ్యానించేస్తూ శ్రీ మెహతా వాస్తవిక విషయాలను చెప్పటం నిందించటమెలా అవుతుందోనని అన్నారు.

కాగితం తయారుచేసే యంత్రాల ఉత్పత్తి

ఐదు పథకాలకు కేంద్రం మంజూరు

న్యూఢిల్లీ, నవంబర్ 22

దేశంలో కాగితం తయారు చేసే యంత్రాల ఉత్పత్తికి గాను కేంద్ర ప్రభుత్వం ఐదు పథకాలను ఆమోదించినది.

ఆమోదించబడిన రెండు పథకాల ప్రకారం రోజుకు 50 టన్నుల కాగితాన్ని తయారు చేసే యంత్రాల ఉత్పత్తి జరుగుతుంది.

కేంద్ర ప్రభుత్వం ఒక పత్రికా ప్రకటనలో పైవిషయాలను తెలియజేసినది

రోజుకు ఐదు టన్నుల కాగితాన్ని తయారు చేసే యంత్రాల ఉత్పత్తి కూడా జరుగుతుంది.

ప్రస్తుతం కాగితం యంత్రాల ఉత్పత్తి భారత దేశంలో జరగటం లేదు. గత సంవత్సరం 3.72 కోట్ల రూపాయల విలువ చేసే యంత్రాలను దిగుమతి చేసారు. విభాగాలను ఉత్పత్తి చేసే యంత్రాలు మట్టుకు ఇప్పుడు దేశంలో ఉన్నాయి.


మరవకండి! శుక్రవారం, నవంబర్ 27, 1959 రాత్రి 9 గం.లకు
బ్రహ్మాండమైన ప్రారంభం
ఇంతకు ముందు ప్రదర్శించనిసరికొత్త ఫీట్సు చూడండి
జెమినీ సర్కస్ (ప్రాచ్య దేశాలలో ఖ్యాతిగాంచినది)
గోషా మహల్ స్టేడియం హైద్రాబాద్
వళ్ళు పులకరించే దృశ్యాలు! కడుపుబ్బ నవ్వు పుట్టించే హాస్యం!!
మరచిపోతారేమో, వెంటనే మీ డైరీలో వ్రాసుకోండి.
1959 నవంబర్ 25 నుంచి ఎడ్వాన్స్ బుకింగ్ ప్రారంభం.

నేడే చూడండి! నేడే చూడండి!!
వర్మనీ పిక్చర్స్ వారి
స్కూల్ మాస్టర్ (హిందీ)
(పిల్లల రామాయణ బ్యాలెట్ గేవాకలర్‌లో)
సకీల, కామినీ కదమ్, బి సరోజాదేవి, రాధాకిషన్, రాజాగోసావి, జాన్, లలితాపవార్, దేవిడ్, ఎమ్.వి. రాజమ్మ, బి ఆర్. పంతులు.
నిర్మాత-దర్శకుడు: బి.ఆర్. పంతులు సంగీతం: వసంత్ దేశాయ్
అలోక్ హైదరాబాద్ రాజేశ్వర్ సికిందరాబాద్ స్టేట్ బారంగాబాద్
నేడు 2 ఆటలు: 6-15, 9-30.
(Trupix) - ఈస్టు ఇండియా విడుదల -

ది సిర్పూర్ లిమిటెడ్
సిర్పూర్-కాగజ్ నగర్ (సెంట్రల్ రైల్వే)
—: మేనేజింగ్ ఏజంట్లు :—
బిర్లా బ్రదర్స్ ప్రయివేట్ లిమిటెడ్
మామూలు సహజసిద్ధమైన సిల్కుకు ఏవిధంగానూ తీసిపోని రీతిని అసిటేట్ రేయిన్ నూలును, ఇతర రకాల నూలును విలక్షణంగా తయారు చేసే ఆధునిక యంత్రం గల పరిశ్రమలో అగ్రగణ్యమైనది
సుందరమైనవి * మన్నికైనవి
తేలికైనవి * ప్రకాశవంతమైనవి
తూర్పు దేశాలలో ఎక్కడా కూడా అసిటేట్ పద్ధతిని సిల్కును తయారు చేసే ఫ్యాక్టరీ లేదన్నది గమనార్హం.

ముద్రణ * ప్యాకింగ్
లేఖనము * ర్యాపింగులకు
సిర్పూరు కాగితమును
ఉపయోగించండి
*
క్రీమ్‌లెయిడ్, కలర్ ప్రింటింగ్
మా ప్రత్యేకత
*
ది సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్
సిర్పూ -కాగజ్ నగర్, సెంట్రల్ రైల్వే.

సహకార సేద్యం—1

నేటి వ్యవసాయ పరిస్థితులు

రచన: శ్రీ మాదల వీరభద్రరావు

మన ఇండియా ప్రధానంగా వ్యవసాయ దేశం. కాని వ్యవసాయోత్పత్తిలో చాలా వెనుకబడి వున్నాము. వ్యవసాయ విధానములు పురాతనములైనవి. ఎకరమునకు సగటు పంట చాలా తరుగు. బహు చిన్న చిన్న కమతాలుగా భూమి, ఆధునిక వ్యవసాయ పద్ధతుల కనుకూల్యమైనదిగా లేదు. గ్రామ సీమల్లో సామాన్య రైతులు దీనిపరికంతో, అప్పుల భారంతో, క్రుంగి కృశించి పోతున్నారు. అందుచేతనే మన వ్యవసాయం అభివృద్ధి చెందితేనే గాని, ఆర్థికాభివృద్ధి చేకూరదు రైతులు బాగుపడితేనే గాని, దేశం సుఖ సంపదలతో, పాడి పంటలతో విలసిల్లదు.

నేటి భారతదేశ వ్యవసాయ దుస్థితిని గమనించినందునే, వ్యవసాయ పునర్వ్యవస్థీకరణ కావాలనిఎల్లరూఅంగీకరిస్తున్నారు. మన వ్యవసాయ విధానాలెలా వుండాలి? ఏ పద్ధతులవలంబించితే అధికాహారోత్పత్తిని, సాంఘిక న్యాయమును సాధించగలం? అనే ముఖ్యాంశంపై విభిన్నాభి ప్రాయాలు వెలువరిస్తున్నారు. కావుననే భూసంస్కరణలన్నా, సహకార వ్యవసాయమన్నా యింతటి వాద ప్రతివాదనలు జరుగుతూ వున్నవి.

ఈ మొదటి అధ్యాయంలో మనదేశ వ్యవసాయ పరిస్థితుల లెక్కలను అవగాహన చేసుకుందాం.

మనజాతీయాదాయం

మన మొత్తం జాతీయాదాయం 6250 కోట్ల రూపాయలు. ఇందులో ఏవే వృత్తులు, పరిశ్రమల నుండి ఎంతెంత ఆదాయం లభిస్తున్నదో చూస్తే మన దేశంలో వ్యవసాయ సమస్య కున్న ప్రాధాన్యత బోధపడుతుంది.

ఈ 6250 రూపాయల్లోను 76.8% అంటే 4800 కోట్ల రూపాయలు వ్యవసాయం నుంచి, 14.6% అంటే 900 కోట్ల రూపాయలు చిన్న తరహా పరిశ్రమలు గ్రామణ కుటీర పరిశ్రమల నుంచి; 8.6% అంటే 550 కోట్ల రూపాయలు పెద్ద భారీ పరిశ్రమల నుండి వస్తున్నది.

1951 సం॥ ప్రభుత్వ లెక్కల ప్రకారం మనదేశంలో "వ్యవసాయం మీద" ఆధారపడిన వారి సంఖ్య 69.8%. రైతులందరూ ఒకే విధంగాలేరు కొందరికి చాలా హెచ్చు భూమి వుంది. హెచ్చు మందికి చాలి చాలకుండా వున్నది. మరి కొందరికి బొత్తిగా లేదు. వ్యవసాయం మీదనే ఆధారపడిన వారిలో నూటికి 8.9 మంది యితరుల భూములు కౌలుకు తీసుకొనే వారు. నూటికి 12.5 మంది అసలు భూమి లేని వ్యవసాయ కూలీలు నూటికి 1.5 మంది ఏ విధమైన స్వంత సేద్యం చేయకుండా భూమిపై యాజమాన్యం గలిగిన భూస్వాములు భూమికలిగినటువంటి వారిలో 5 ఎకరాలకంటే తక్కువ భూమివున్న వారు నూటికి 85 మంది వున్నట్లు ప్రభుత్వ లెక్కలు తెలుపు తున్నవి.

ఇక భూమి ఎవరెవరి కింద ఎంత శాతం కమతాలు వున్నవో చూద్దాం. 5 ఎకరాలలోపు కమతాలు నూటికి 43 వున్నవి. మొత్తం భూమిలో వీటి కింద 15.5 శాతం మాత్రమే. 25 ఎకరాలపై నున్న కమతాలు, మొత్తం కమతాల్లో 4.5% వున్నవి వీటికింద నున్న భూమి మొత్తం భూమిలో 34.4% వుంది.

(భారత ప్రభుత్వ వ్యవసాయ ప్రతినిధి వర్గనివేదిక నుండి)

భూకమతాల స్వరూపం

1954 నుండి 1957 సరికాలంలో జాతీయ నమూనా సర్వేవారు మన దేశంలో భూకమతాలను గూర్చి విచారించి, పరిశీలన చేశారు. వారిసారాంశాన్నిక్లుప్తంగా తెలుసుకుందాం.

జాతీయ నమూనా సర్వేప్రకారం భారత దేశపు గ్రామాల్లో మొత్తం 6.5 కోట్ల కుటుంబాలు నివసిస్తున్నట్లు తేలింది.

(ఎ) వీరి అధీనంలో 31 కోట్ల ఎకరాల భూమి వుంది. దేశవైశాల్యం రీత్యా యిది నూరింటి 38 వంతులు. దేశంలో వుపయోగకరమైన భూమిలో నూరింటి 61 వంతులు.

(బి) వీరిలో 1/5 వంతు అంటే ఒక కోటిన్నర కుటుంబాలకు బొత్తిగా భూవసతి అంటూ లేదు. ఈ గ్రామాల్లోని కుటుంబాల్లో సుమారు నాలుగో వంతువరకు ఒక ఎకరం కన్నా తక్కువ భూమే కలిగి వున్నారు. సగానికి కొంచెం తక్కువ మందికి అసలు భూమి తీత్ర బోవటమో, ఎకరంకంటే తక్కువగా వుండటమో పరిస్థితిగావుంది. గ్రామాల్లోనున్న అన్ని కుటుంబాల యాజమాన్యంలో వున్న భూమిలో వీరివంతు మాటికి ఒకటికి కొంచెంపైచిలుకు.

(సి) ఈ కుటుంబాలలో నాలుగింట మూడు వంతులకు అసలు భూమి లేనే లేదు. లేదా 5 ఎకరాలకు తక్కువగా వుంది. మొత్తం భూ వైశాల్యం రీత్యా వీరివాటా అరింట ఒక వంతు.

(డి) ఈ అన్ని కుటుంబాల యాజమాన్యంలోనున్న సగటు భూమి సుమారు 4.7 కోట్ల ఎకరాలు. ఇందులో అసలు భూమి లేనటువంటి వారిని గూడా చేర్చి యీ దామాషా లెక్కలు కట్టారు.

(ఇ) గ్రామాల్లో వున్న మొత్తం కుటుంబాల్లో నూరింట 69.5 వంతులు కౌలుకివ్వలేదు. 12.5 వంతుల మంది కొంత వరకు కౌలు కిచ్చారు. నూరింట 2 వంతుల మంది పూర్తిగా తమ భూమి నంతనూ కౌలు కిచ్చారు.

మిగిలిన 22 వంతుల మందికి అసలు భూ వసతేలేదు.

(యఫ్) ఈ కుటుంబాల్లో నూరింట 90 వంతులు తమ భూమిని వ్యక్తిగతంగా తామే సాగు చేసుకుంటున్నారు.

(జి) దేశం మొత్తం మీద కుటుంబాల్లో నూరింట 10 వంతులు యితరులతో కలసి వుమ్మడిగా భూ వసతి గల్గి వున్నారు. నూరింట 6 వంతుల మంది కేవలంవుమ్మడిగా కలిసిభూమిసాగుచేసుకుంటున్నారు. మిగతా 4 వంతులు వుమ్మడిగాను, వ్యక్తిగతంగాను కూడా భూమిని చేసుకుంటున్నారు. మొత్తం భూమిలో నూరింట 8వ వంతు భూమి యిలా వుమ్మడి మ్యానేజిమెంట్ క్రింద వుంది.

(నేషనల్ శాంపుల్ సర్వే).

సగటు భూకమతాలు

మన దేశంలో సగటు కమతం పరిమాణం నానాటికి తగ్గిపోతున్నది. దీనికి కారణాలనేకం వున్నవి. ఆర్థిక క్లిష్ట పరిస్థితుల వల్ల రైతులు అప్పులపాలై, ఆ అప్పుల క్రింద వడ్డీ వ్యాపారులకు ఆస్తులు కట్టినారు. మన హిందూ వారసత్వ చట్టం, కార్య ఖరామత్తులకగు ఖర్చులు, అజ్ఞానం మున్నగునవి కొంత కారణం కావచ్చు.

దేశంలో ఎకరంలోపు వున్నవారు వ్యవసాయ చార్లలో100కి 17 మంది
1 నుంచి 2 1/2 ఎ.లోపు " -21 మంది
2 1/2— 5 ఎ. " -21 మంది
మొత్తం 59

అంటే 5 ఎకరాలలోపు వ్యవసాయ దార్లలో 59 మంది అని 'యిటీవలి సర్వాప్తు' ఫలితంగా తేలింది అంటే అత్యధికసంఖ్యాకులకు చాలీ చాలని భూమిమాత్రమే వుంది.

మన దేశంలో రైతుల సగటు కమతం 3 ఎకరాల నుంచి 5 ఎకరాలలోపు వుందని ప్రభుత్వ లెక్కలు స్పష్ట పరుస్తున్నవి ఉదాహరణకురాష్ట్రాలలోజరిగిన పరిశీలనా ఫలితాలివి:

1. పశ్చిమ బెంగాల్‌లో సగటు కమతం 2-4 ఎకరములు. నూటికి 42.7 కుటుంబాలకు 2 ఎకరాలలోపే వుంది.

2 మద్రాసులో నూటికి 74 కమతాలు 2.4 ఎకరాల లోపువి. ఇక్కడ సగటు కమతం 4-5 ఎకరాలని అంచనా.

3. యు. పి. లో సగటు కమతం 6 ఎకరములు. నూటికి 27.3 కమతాలలో 2.5 ఎకరాలంటే తక్కువ భూమి వుంది.

4. పంజాబురాష్ట్రంలో వ్యవసాయ దార్లలో హెచ్చు మంది 3 ఎకరాలోపు వారే అక్కడ సగటు కమతం 7.3 ఎకరాలు వుంది.

5. ఆంధ్ర మిగతా రాష్ట్రముల స్థితి కూడా యిలానే. యింత కంటే తరుగుగానే వుంది. బీహార్, ఒరిస్సా వంటి రాష్ట్రాలలో సగటు భూ కమతం 3 ఎకరములు. బొంబాయిలో 12 ఎకరాలున్నది. యిదివరకటి తిరుకొచ్చిలో ఒక్కొక్క వ్యవసాయ దారునికి 36 సెంట్ల భూమి మాత్రమే. మన దేశం లోని సగటు భూ కమతాలను ఇతర దేశాల కమతాలతో పోల్చి చూస్తే ఆశ్చర్యమేస్తుంది.

బ్రిటన్‌లో సగటు ఒక్కొక్క ఖండంలో 62 ఎకరాలు. డెన్మార్క్‌లో 40 ఎకరాలు, అమెరికాలో 159ఎకరాలు, కెనడాలో 234 ఎకరాలు. మనకూ ఆ దేశాల కమతాలకు ఎంత తేడా వుందో చూడండి.

ఆహార సమస్య

మన సగటు ఎకరా పంట బహు తక్కువగా వుంది ఇపానులాంటి దేశాల్లో పరి పంట సగటు ఎకరానికి మన కంటే మూడు రెట్లు ఎక్కువగా పండిస్తున్నారు. గోధుమ పంటలో అన్ని దేశాల కంటే మన పంట తక్కువే.

మరదిముఖ్యంగా వ్యవసాయదేశమే గాని, సగటున లభించే ఆహార పదార్థాలు 18 ఔన్సులు మాత్రమే. కాని పుష్టిగా, ఆరోగ్యంగావుండాలంటే ఒక వ్యక్తి రోజుకు 48ఔన్సులు ఆహార పదార్థాలు తీసుకోవాలి. గ్రుడ్లు, పండ్లు, పాలు మొదలైన విటమినులు, పోషక పదార్థాలు సామాన్య జనులకు అసలు అందు బాటు లో నే లేకుండా పోతున్నవి.

మన దేశంలో సరియైన పంటలే నందున పండినవి చాల నందున లవుతున్నందున గత 10 ఏండ్లలోనుసుమారు 1160కోట్ల రూపాయలతండిగింజలువిదేశాలనుండిదిగుమతి చేసుకొన వలసిన దుస్థితి దాపురించింది. దేశంలో అధికాహారోత్పత్తిని సాధించుకోటానికి, స్వాతంత్ర భారతావతరణ అనంతరం అనేక ప్రయత్నాలు జరుగుతూ వున్నవి. మెట్ట భూములకు నీటి వనరులుకలిగించడానికి నదీలోయప్రాజెక్టుల నిర్మాణం చేస్తున్నారు. వ్యవసాయదార్లకు బుణాలు మంజూరు చేస్తున్నారు. ఎరువులు, మంచి విత్తనాలు సప్లయి చేస్తున్నారు. జపాను వరి సాగు పద్ధతి నవలంభిస్తున్నారు.

వీటన్నిటి ఫలితంగా కొంత మార్పు వచ్చిన మాట నిజమే. గత 10 ఏండ్లలోను మన ఆహార ధాన్యాల ఉత్పత్తి సుమారు నూటికి 25 వంతుల వరకు పెరిగింది. 2 కోట్ల 50 లక్షల ఎకరాలు అదనంగా భూమి సాగులోకి వచ్చింది. ప్రస్తుతం నిర్మాణంలో నున్న యిరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి అయ్యేసరికి మరికొంత భూమి ఫల సాయంలోకి వస్తుంది.

ఇదివరకటికంటే ఆధునిక వ్యవసాయ పద్ధతులు ప్రవేశపెట్టటం జరుగుతున్నది. 5 ఏండ్ల క్రితం 12వేల ఆయిల్ యింజనులు వుండేవి. ఇప్పుడు 12 లక్షల యింజనులు వుపయోగంలో వున్నవి.

(మిగతా 3వ పేజీలో)

సహారాలో ఫ్రాన్స్ అణ్వాస్త్ర ప్రయోగం

స్పష్టి చెప్పాలని జనరల్ అసెంబ్లీ తీర్మానం

ఐక్యరాజ్య సమితి, న్యూయార్క్, నవంబర్ 20

సహారాలో అణ్వాస్త్ర ప్రయోగం జరపరాదని జనరల్ అసెంబ్లీ ఫ్రాన్స్‌ను నేడు కోరినది.

ఇందుకు సంబంధించి రాజకీయ సంఘం చేసిన సిఫార్సును అసెంబ్లీ నేడు ఆమోదించినది. తీర్మానానికి అనుకూలంగా 51, వ్యతిరేకంగా 16 ఓట్లు వచ్చాయి. 15 మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొన లేదు.

ఓటింగ్‌లో పాల్గొనని సభ్యుల సంఖ్య లెక్కవేయరు గనుక సభ్యుల మొత్తం సంఖ్య 67అనుకుంటే 51(అనుకూలంగా ఉన్నవారి సంఖ్య) 67 లో మూడింట రెండు వంతుల మెజారిటీ కన్నా అధికమే గనక సిఫార్సు ఆమోదించబడినది.

ఆ తీర్మానం ఫ్రెంచి ప్రభుత్వ నిర్ణయం పట్ల తీవ్ర ఆందోళనను కూడా వ్యక్తపరుస్తున్నది.

అంతకు ముందు ఫ్రెంచి ప్రతినిధి జూల్స్‌మోచ్ తీర్మానాన్ని త్రోసివేయాలని గట్టి విజ్ఞప్తి చేశారు. తీర్మానాన్ని ఆమోదించి నప్పటికీ ఫ్రెంచి ప్రభుత్వం వినేది లేదని ఆయన హెచ్చరిక కూడా చేశారు. వచ్చే కొన్ని నెలలలో ప్రయోగం జరిపి తీరుతుందని అన్నారు.

తీర్మానానికి అనుకూలంగా ఇంత పెద్ద మెజారిటీ రావటం అందరికీ ఆశ్చర్యం కల్గించినది. రాజకీయ కమిటీలో తీర్మానానికి మామూలు మెజారిటీ మాత్రమే వచ్చింది. మూడింట రెండు వంతుల మెజారిటికి రెండు ఓట్లు తక్కువ బడ్డాయి. అప్పుడే మూడింట రెండు వంతుల మెజారిటీ వస్తే అసెంబ్లీలో తీర్మానం తప్పనిసరిగా ఆమోదించబడుతుందని అప్పుడే నమ్మకం ఉండేది.

అమెరికా, బ్రిటన్ దేశాలు రెండు కమిటీలోను, అసెంబ్లీలోను కూడా తీర్మానాన్ని వ్యతిరేకించాయి.

మత,ధార్మిక సంస్థలకు భూసంస్కరణల అన్వయం

తగదని మైసూర్‌లోని భిన్న మత సమ్మేళన తీర్మానం

బెంగుళూర్, నవంబర్ 22

మైసూర్ భూసంస్కరణ బిల్లును మత,ధార్మిక సంస్థ లాలూను భూములకు కూడా అన్వయింపచేయడానికి నిరసన తెల్పుతూ మైసూర్ రాష్ట్రంలోని భిన్న మతస్థుల సమైక్య సభలో తీర్మానించారు

రాష్ట్రంలోని హిందూ, ముస్లిం, క్రైస్తవ, జైన్ మతాల ప్రతినిధులు 200 మంది నేడు యిక్కడ సమావేశమై పై నిరసన తీర్మానం చేశారు.

ఈ సమావేశం ఏర్పాటు చేసిన ఉడిపి మఠాధిపతి విభుధేశ్వర తీర్థ స్వామి సమావేశంలో ప్రకటిస్తూ

తటస్థ విధానంలో మార్పు లేదు

శ్రీ నెహ్రూ పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబర్ 21

భారత దేశం అనుసరిస్తున్న తటస్థ విధానం సరియైనదనీ, చైనా సరిహద్దు వివాదం వంటి సంఘటనలు మన విధానాన్ని మార్చలేవని ప్రధాని నెహ్రూ నిన్న రాత్రి ఇక్కడ అన్నారు.

ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన విందు అనంతరం క్లబ్బు అధ్యక్షుడు దుర్గాదాస్ విజ్ఞప్తిని పురస్కరించుకొని ఇండియా విధానాలపై ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

చిన్న చిన్న విషయాలు తప్పించి స్థూలంగా భారత ప్రభుత్వం అనుసరిస్తున్న తటస్థ విధానం సరియైనదని ఆయన అన్నారు.

యుద్ధాలు:ఆయుధాలు

'ఆధునిక యుద్ధం'లో సాంప్రదాయ సిద్ధమైన ఆయుధాలకు స్థానం లేదని కాంగ్రెస్ ఇటీవల పార్లమెంటరీ పార్టీ సమావేశంలో తాము చేసిన ప్రసంగంలో వెలిబుచ్చిన అభిప్రాయాన్ని ప్రధాని నెహ్రూ నేడు బలపరచారు.

ఒక దేశం సాంప్రదాయ సిద్ధమైన ఆయుధాలను పట్టుకొని అణ్వాయుధాలు కల దేశంతో పోరాడ జాలదని మాత్రమే తాము అన్నట్టు ఆయన చెప్పారు.

కాని ప్రజలు గట్టి హృదయం కలవారైతే ఏ ఆయుధాలనైనా ఎదుర్కొంటారు. కాని తలవంచరు అని ఆయన అన్నారు. వారు ప్రాణాలు కోల్పోవచ్చు. కాని లొంగటం మాత్రం అసంభవం అని కూడా అన్నారు.

యుగోస్లావ్ కమ్యూనిస్టులకు మార్షల్ టిటో హెచ్చరిక

బెల్‌గ్రేడ్, నవంబర్ 21

యుగోస్లావియాకు వస్తున్న విదేశీ, యాత్రికులకు ఆర్థికరహస్యాలు వెల్లడించడము, వారితోపూనుకొనితిరగటం తగదని, అలాచెయ్యటంనేరంకాగలదని, యుగోస్లావియా అధ్యక్షులు మార్షల్ టిటో గత గురువారంనాడు హెచ్చరిక చేశారు. ముఖ్యంగా ఇలా ప్రవర్తించే కమ్యూనిస్టులను పార్టీ నుంచి బర్తరఫ్ చేయడమే గాక అరెస్టు చేయడం కూడా జరుగుతుందని వారు హెచ్చరించారు.

ఆయిల్ కంపెనీ ఆదాయంలో60శాతం పన్ను విధింపు

హవానా, నవంబర్ 21

క్యూబాలోని నూనె కంపెనీలన్నీ వాటికి వచ్చే ఆదాయంలో 60 శాతం ప్రభుత్వానికి పన్ను రూపంలో యిచ్చుకోవాలని క్యూబా ప్రభుత్వం నేడు నిర్ణయించింది.

క్యూబాలో బ్రిటిష్, అమెరికన్ ఆయిల్ కంపెనీలు మూడు పని చేస్తున్నాయి.

స్త్రీలకు ప్రత్యేక హిందీ తరగతులు

హైదరాబాద్, నవంబర్ 18

చిక్కడపల్లి, నారాయణగూడా, బర్కత్‌పురా, ఆర్. టి. డి. కాలనీ, విజయనగర కాలనీ, మలక్‌పేట కాలనీ, యర్రమంజిల్, ఎం. ఎల్. ఏ క్వార్టర్లలో హైదరాబాద్ హిందీ ప్రేమీ మండలి పక్షాన స్త్రీలకు ప్రత్యేక హిందీ తరగతులు ఏర్పాటు చేయబడినవి. 1960 ఫిబ్రవరి లో జరగబోవు దక్షిణ భారత హిందీ ప్రచార సభవారి ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాష పరీక్షలకు శిక్షణ ఇవ్వబడును. వివరములు దక్షిణ భారత హిందీ ప్రచార సభ, ఆంధ్ర కార్యాలయము నుండి గానీ, హిందీ ప్రేమీ మండలి కోఠి వద్ద సుల్తాన్ బజార్ కార్యాలయము నుండి గాని తెలుసుకొన వచ్చును.

నాస్తిక వ్యతిరేక వర్గాల ఐక్యత ఆధారంగా, అఖిల భారత సర్వ మత సమ్మేళనం ఏర్పాటుచేయవచ్చుననే ఆశ కల్గుతోంది.

యువకులకు సైనిక శిక్షణ అవసరం

ప్రధాని నెహ్రూ సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 21

నిస్వార్థ స్వభావం, క్రమశిక్షణ అలవరచుకోవటం ద్వారా చైనా దురాక్రమణ ప్రమాదాన్ని ఎదుర్కొనటానికి మానసికంగా సంసిద్ధులు కావాలని ప్రధాని నెహ్రూ నేడిక్కడ ప్రజలను ఉద్బోధించారు.

ఢిల్లీ ప్రాంతీయ సైన్యాధికారుల గౌరవార్థం జరిగిన సన్మాన సభలో ఆయన పై విధంగా ఉద్బోధించారు

చైనా దురాక్రమణ సంఘటనలు భారత ప్రజలలో సంచలనం కలిగించాయనీ, ప్రజలలో కోపం, ద్వేషభావాలు ప్రబలాయనీ, ఆత్మ గౌరవంగల యే దేశమైనా దురాక్రమణను సహించకపోవటమన్నదే ఇందుకు కారణ మనీ ఆయన అన్నారు.

వ్యక్తిగత స్వార్థాన్ని విస్మరించి, పార్టీ విభేదాలను అధిగమించి ప్రజలు సమైక్యం కావలసిన సమయం ఆసన్నమైనదని ఆయన అన్నారు.

చిన్నదైనా, పెద్దదైనా ప్రమాదాన్ని ఎదుర్కొనటానికి సర్వసన్నద్ధంగా ఉండాలనీ, అన్ని వృత్తులలోని ప్రజలు ప్రాంతీయ సైన్యంలో చేరి సైన్యానికి, ప్రజలకు మధ్యసేతువుగా ఏర్పడాలనీ ఆయన అన్నారు.

యువకులకు సైనిక శిక్షణ ఎంతైనా అవసరమనీ, కళాశాలల్లోనూ, పాఠశాలల్లోనూ చదువుకొనే విద్యార్థులకు సైనిక శిక్షణ ఇవ్వటం వల్ల శారీరికంగా దృఢంగా ఉండగలుగుతారనీ ఆయన అన్నారు.

జమ్ము నగరంలో పాకిస్తాన్ గూఢచారి ఉద్యోగుల అరెస్టు

జమ్ము, నవంబర్ 21

జమ్ము నగరంలోని తాలబ్ గేట్ ఖాన్ ప్రాంతంలో పాకిస్తాన్ గూఢచారులుగా అనుమానించబడిన ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసారు.

ఒక పాకిస్తాన్ గూఢచారి అధికారి ఆదేశాల ప్రకారం విద్రోహకర కార్యకలాపాలు సాగించటానికిగాను పై వ్యక్తులు జమ్ములో ప్రవేశించినట్టు పోలీసులు తెలియజేసారు.

ఇండియా, పాకిస్తాన్ తూర్పు సరిహద్దు

ఒడంబడిక అమలు

కరీంగంజ్, నవంబర్. 20

ఇటీవలి సరిహద్దు ఒడంబడిక ననుసరించి ఈ ప్రాంతంలో సరిహద్దుకు ఇరువైపులా నిర్మించబడిన కందకాలు ఇప్పుడు పూడ్చివేయబడుతున్నాయి.

ఒడంబడిక ప్రకారం సరిహద్దుకు 150 గజాల దూరంలో దళాలు ఉండటానికి వీలులేదు కనుక సరిహద్దు గస్తీ స్థావరాల నుంచి దళాలను ఉపసంహరించుకోవటం జరుగుతున్నది.

కేరళపై హైద్రాబాద్ జట్టు గెలుపు

హైద్రాబాద్, నవంబర్ 22

రాంసత్రాఫీ దక్షిణ జోన్ క్రికెట్ పోటీలో కేరళ జట్టుపై హైద్రాబాద్ జట్టు గెలిచింది. నూడవ రోజు ఆట ప్రారంభమైన 95 నిమిషాలకు ఒక ఇన్నింగు 95 పరుగులతో హైద్రాబాద్ జట్టు గెలిచింది. పోటీ ఫతేమైదానంలో జరిగింది

పది లక్షలతో కూలీలకు వెయ్యి ఇండ్లు

బొంబాయి ప్రభుత్వ పథకం

సూరత్, నవంబర్ 22

సూరత్ జిల్లాలో భూమి లేని వ్యవసాయ కూలీలకు 500 ఇండ్లు నిర్మించడానికి 371 వేలరూపాయలు బొంబాయి ప్రభుత్వం మంజూరు చేసింది.

ఇదే విధంగా గిరిజనులకు 657 ఇండ్లు నిర్మించడానికి 492 వేల రూపాయలు కూడా మంజూరు చేసింది

ఈ స్కీము క్రింద పది, పదకొండు వందల రూపాయలు ఖర్చయ్యే ఇంటికి 750 రూపాయలు సబ్సిడీ యిస్తారు. 15×12 అడుగుల హాలు, 12×6 అడుగుల వంట గది, 16×12 అడుగుల వరండా వుంటుంది ప్రతి యింటికి.

గోవా రాజకీయ బాధితులు

బొంబాయి, నవంబర్ 21

గోవాలోను, బయట కూడా రాజకీయ బాధితులకష్ట సుఖాలు ఆలోచించవలసిందిగా భారత ప్రభుత్వాన్ని, భారతీయ రాజకీయ పక్షాలను కోరుతూ నేడిక్కడ తీర్మానించారు. ఈ సందర్భంగా పడుగురితోకూడిన ఒక ఉప సంఘాన్ని నియమించారు. బొంబాయి నగరంలోనే 200 మంది గోవన్ రాజకీయబాధితులున్నారు. వారు అష్టకష్టాలు అనుభవిస్తున్నారనీ, వారందరిని ఆర్థికంగాను, యితరత్రాను ఆదుకోవాలని కోరుతూ ఆ సమావేశంలో తీర్మానించారు.

శ్రీ ఢేబర్

మద్రాసు, నవంబర్ 21

మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబర్, ఎ.ఐ.సి.సి. కార్యదర్శి శ్రీమతి సుచేతా కృపలానీ ట్రివేంద్రం వెడుతూ నేటి మధ్యాహ్నం ఇక్కడకు వచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాహాల విషయంలో ఇది వరకు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అరివిన కృషిని కొనసాగించగలమని ఆయన అన్నారు. శ్రీ ఢేబర్, శ్రీమతి కృపలానీ రేపు ట్రివేంద్రం వెడతారు.

9 వ దిగ్విజయ వారం!
భాస్కర్ ప్రొడక్షన్స్ వారి
మనోరమ
కృష్ణకుమారి, బాలయ్య, రమణారెడ్డి, సూర్యకాంతం.
ఆటల సమయాలు: 6-00, 9-30.
నూర్ మహల్-అంబర్‌పేట
తర్వాత చిత్రం:
చిత్రటాకీస్-సికిందరాబాద్
[Nima] -ఉదయశ్రీ రిలీజ్-

4 వ సంయుక్త వారం!
నవీనా ఫిలిమ్స్ వారి
సట్టా బజార్
నీనారుమారి, బలరాజ్ సాహనీ, జానీవాకర్, సురేష్, విజయచౌధరి
లిబర్టీ-హైద్రాబాద్ సాదియా-బారంగాబాద్
ఆటల సమయాలు: 6-30, 9-30
(Trupix) - శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్ -

8 వ సంయుక్త వారం!
ఈగల్ ఫిలిమ్స్ వారి
ఉజాలా
మాలాసిన్హా, షమ్మీకపూర్, రాజ్‌కుమార్, కుమ్‌కుమ్, ధూమల్, లీలాచిట్నీస్.
సంగీతం: శంకర్ జైకిషన్
రాయల్ హైద్రాబాద్ అలంకార్ సికింద్రాబాద్
ఆటల సమయాలు: 6-30, 9-30.
(Trupix) - మహేశ్వరీ పిక్చర్స్ రిలీజ్ -

14 వ వారం!

ప్రేక్షకులను ఉర్రూత లూగిస్తున్న చిత్రం

వి. శాంతా రామ్ హరి

నవరంగ్

టెక్నికలర్

సంధ్య, మహీపాల్, వందన, ఆగా

ప్రభాత్

హైదరాబాద్

ఫోన్: 34543

ఆటల సమయాలు: 6-15, 9-30

ఫ్రీ పాసులు చెల్లవు.

మీ అభిమాన తారలను కల్సుకోండి! ఏ చిత్రంలోను మీరు చూచి ఉండ లేదు

కుమార్, జైజయంతీ మాల

జెమినీ వారి మహోజ్వల సాంఘిక

పైగామ్

ఇప్పుడు ప్రదర్శించబడుతోంది

జఘురుద్ హైదరాబాద్

అజంతా సికింద్రాబాద్

ప్రతి రోజు 2 ఆటలు: 6-15, 9-30

అశోక్-నిజామాబాద్

లిబర్టీ-వాండేడ్

విజై-లాతూర్

సంజీవరెడ్డి నిష్క్రమణ

"ప్రస్తుత పరిస్థితులలో రాష్ట్రానికి నష్టదాయకం"

విజయవాడ, నవంబర్ 20

విజయవాడ పట్టణ యువజన కాంగ్రెస్ కమిటీ అత్యవసర సమావేశం బుధవారం(18 వ తేదీ)సాయంత్రం శ్రీ వండ్రాసి పోతన్నగారి అధ్యక్షతన జరిగింది. అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నిక కానున్న శ్రీ సంజీవ రెడ్డిగారు ప్రస్తుత పరిస్థితులలో ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రత నుండి వైకి వెళ్ళడం వాంఛనీయం కాదని అభిప్రాయపడుతూ, ఈ క్రింది తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

తీర్మానపాఠం

శ్రీ సంజీవరెడ్డిగారు ఆంధ్రప్రదేశ్ అవతరణకు మూల కందం అయిన చూపిన నేర్పు, ఓర్పు, కృషి ఆంధ్ర జాతికి ఆదర్శ ప్రాయం. ముఖ్యమంత్రి గాయింత కాలం యింత యోగ్యతతో నిర్వహించిన వారు అరుదు. అటు సంస్థను, ఇటు పరిపాలనా వ్యవస్థను, రెండు కన్నులుగా కాపాడుకుంటూ అన్ని శాఖలను అభివృద్ధి పర్చుకుంటూ ఎక్కడా ఏకొరతా, ఏపొరపొచ్చపొడ చూపకుండా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకుంటూ ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి ఆదర్శ నాయకుడుగా రూపొందిన మంచి సమర్థుడు ప్రముఖ ప్రతిపక్ష నాయకుడుగా వ్యవహరించిన శ్రీ పి. వి. జి. రాజు కాంగ్రెస్‌లో లీనం చేయగల శక్తి ఒక్క సంజీవరెడ్డికే కలదని నిరూపణ చేసుకున్నాడు.

ఒక ప్రక్క బలమైన ప్రతిపక్షంగా ముందుకు త్రోసుకొనివస్తున్న స్వతంత్ర పార్టీ నీడ ఆంధ్రప్రదేశ్‌లో పడకుండా వుండాలంటే శ్రీసంజీవరెడ్డిగారి నాయకత్వం యిక్కడ ఎంతో అవసరమై వుంది గ్రామాలలో పరిపాలనా వికేంద్రీకరణ వంటి మహత్తర కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టి దాన్ని ఫలవంతం చేయబోవు సమయంలో ఆయన మార్పు అన్నిందాలా తీరని లోటనక తప్పదు. అఖిల భారత కాంగ్రెస్ సంఘ అధ్యక్షులుగా పోటీ లేకుండా ఎన్నుకోబడ్డ స్థితి ఆయనకు కలగడం వారి యోగ్యతకు, బుద్ధి బలానికి, దక్షతకు నిదర్శనం. అది ఎంతో గర్వించ దగ్గ విషయం కూడా అయినప్పటికీ రాష్ట్ర పరిపాలనా వ్యవస్థను బట్టి యిది అనర్థదాయకమనక తప్పదు."

సారస్వత పరిషత్తు పరీక్షలు

హైద్రాబాద్, నవంబర్ 22

ఆంధ్రసారస్వత పరిషత్తు ప్రాథమిక, ప్రవేశ, విశారద - పూర్వోత్తరభాగ పరీక్షలు 1960 జనవరి నెలలో జరుగగలవు. పరీక్షా తేదీలు త్వరలో ప్రకటింపబడును.

నవంబర్ మాసాంతమువరకు అభ్యర్థి పత్రములు, శుల్కములు స్వీకరింపబడును.

జిల్లా పరిషత్తులలో కాంగ్రెస్ పార్టీల ఏర్పాటు

నాయక, ఉపనాయకుల నిర్ణయ కార్యక్రమం

హైద్రాబాద్, నవంబర్ 22

వివిధ జిల్లా పరిషత్తులలో కాంగ్రెస్ పార్టీల ఏర్పాటుకు పార్టీ నాయకుడు, ఉపనాయకుని నిర్ణయానికి ఈ క్రింది ప్రతినిధులను ఆయా జిల్లాలకు ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం నియమించింది. ఈ ప్రతినిధులు ఆయా జిల్లా పరిషత్తు కాంగ్రెస్ పార్టీల సమావేశాలు ఆయా ప్రదేశాలలో, ఆయా తేదీలందు జరుపుతారు. పార్టీ భ్యుల అభిప్రాయాలు తెలుసుకొని, రాష్ట్రప్రతినిధులు పార్టీ నాయక, ఉపనాయకులను నిర్ణయిస్తారు. వీరే జిల్లా పరిషత్తు అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులౌతారు.

పరిషత్తులన్నిటిలో హరిజనులు, ఇద్దరు శ్రీ సభ్యురాంద్రకోటాష్ విషయమై, రాష్ట్ర ప్రతినిధి సంప్రదింపులపై పార్టీ నాయకుడే నిర్ణయిస్తారు. పార్టీలో సభ్యులు చేర్పించుకొనే విషయమై వచ్చే తగాదాలన్నింటిలో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు తుది నిర్ణయం చేస్తారు.

శ్రీ కాకుళం జిల్లా శ్రీ డి. సంజీవయ్య, శ్రీకాకుళంలో నవంబర్ 26

విశాఖపట్నం జిల్లా శ్రీ జి. యస్. రాజు విశాఖపట్నంలో నవంబర్ 27.

తూర్పు గోదావరి జిల్లా శ్రీ యన్. రామచంద్రారెడ్డి, కాకినాడలో నవంబర్ 27.

పశ్చిమ గోదావరి జిల్లా శ్రీ జె.వి. నర్సింగరావు ఏలూరులో నవంబర్ 24

కృష్ణా జిల్లా శ్రీ యస్ వి. పి. పట్టాభి రామారావు బందరులో నవంబర్ 26.

గుంటూరు జిల్లా శ్రీ వి. బసవరాజు తెనాలిలో నవంబర్ 26.

నెల్లూరు జిల్లా శ్రీ ఆర్ నారాయణ రెడ్డి నెల్లూరులో నవంబర్ 23.

చిత్తూరు జిల్లా శ్రీ పాగా పుల్లారెడ్డి చిత్తూరులో నవంబర్ 27.

కడప జిల్లా శ్రీ పిడతల రంగారెడ్డి కడపలో నవంబర్ 25.

అనంతపురం జిల్లా శ్రీ వి.కె. నాయక్ అనంతపురంలో నవంబర్ 24

కర్నూల్ జిల్లా శ్రీ వి.కె. నాయక్ కర్నూల్‌లో నవంబర్ 23.

హైద్రాబాద్ జిల్లా శ్రీ యస్.వి. పి. పట్టాభిరామారావు హైద్రాబాద్‌లో నవంబర్ 25

ఖమ్మం మెట్టు జిల్లా శ్రీ కె. యస్. నారాయణ ఖమ్మం మెట్టులో నవంబర్ 25.

వరంగల్ జిల్లా శ్రీ కె. వి. రంగారెడ్డి వరంగల్‌లో నవంబర్ 25.

మహబూబ్ నగర్ జిల్లా శ్రీ పిడతల రంగారెడ్డి మహబూబ్ నగర్‌లో నవంబర్ 26.

మెదక్ జిల్లా శ్రీ యం. నర్సింగరావు సంగారెడ్డిలో నవంబర్ 25.

నిజామాబాద్ జిల్లా శ్రీ వి. వి. గురుమూర్తి నిజామాబాద్‌లో నవంబర్ 26.

కరీంనగర్ జిల్లా శ్రీ పి. వెంకట్రావు కరీంనగర్‌లో నవంబర్ 26.

నల్గొండ జిల్లా శ్రీ కె. వి. రంగారెడ్డి నల్గొండలో నవంబర్ 27.

ఆదిలాబాద్ జిల్లా శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ ఆదిలాబాద్‌లో నవంబర్ 26.

సిరా అవసరం లేని ఫౌంటెన్ పెన్నులు

హైద్రాబాద్‌లో తయారీకి సన్నాహాలు

హైద్రాబాద్, నవంబర్ 21

హాంబర్గులో (పశ్చిమ జర్మనీ) సిరా పొయ్యే అవసరంలేని బాల్-పాయింట్ పెన్స్ తయారు చేయడంలో 15 నెలలు శిక్షణ పొంది శ్రీ కె. వి. నరసింహాచారి హైద్రాబాద్ తిరిగి వచ్చారు. రాజమండ్రిలోని ఫౌంటెన్ పెన్ కంపెనీ రత్నం బ్రదర్స్‌వారి స్కాలర్‌షిప్ మీద వీరు జర్మనీలో శిక్షణ పొంది వచ్చారు. హైద్రాబాద్‌లో రత్నం బ్రదర్స్‌వారి సహకారంతో బాల్-పాయింట్ పెన్నుల ఉత్పత్తి కర్మాగారాన్ని నెలకొల్పుతారట.

చైనా దురాక్రమణకు నిరసనగా విద్యార్థుల ప్రదర్శన

విజయవాడ, నవంబర్ 20

విజయవాడ నగరం లోని కళాశాలల, హైస్కూళ్ల విద్యార్థు లంతా ఈ దినం సమ్మె చేశారు. చైనా దురాక్రమణకు నిరసనగా విద్యార్థులీ సమ్మె చేశారు. సరిహద్దు సమస్య సక్రమ పరిష్కారంలో విద్యార్థుల పూర్తి మద్దతు ప్రభుత్వానికి వుంటుందని హామీ యిస్తూ సాయంత్రం జరిగిన బహిరంగ సభలో తీర్మానించారు.

అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశాలు

హైద్రాబాద్, నవంబర్ 21

ఆంధ్రప్రదేశ్ శాసన సభ సమావేశం డిసెంబర్ 7 వ తేదీన ప్రారంభమౌతుందని నేడు అధికారికంగా ప్రకటించారు.

శాసన పరిషత్తు సమావేశం డిసెంబర్ 14 న ప్రారంభమౌతుంది.

శాసనసభ సమావేశాలు డిసెంబర్ 22 వరకు జరుగవచ్చును.

ఎద్దు బండి రైలుతో ఢీకొనగా ఒకనికి గాయాలు

హైద్రాబాద్, నవంబర్ 21

పుల్లివైజ్యనాథ్-ఘట్ నందూర్ స్టేషన్ల మధ్య ఒక గేటులేని లెవల్ క్రాసింగ్ వద్ద ఎద్దుబండితో గూడ్సు రైలు గుద్దుకోగా, బండి మనిషికి దెబ్బ తగిలింది. బండి వానికి పుల్లివైజ్యనాథ్ రైల్వే ఆసుపత్రిలో చికిత్స జరుగుతున్నది. ఈ ప్రమాదం ఈ ఉదయం జరిగింది. దీనివల్ల రాకపోకలకు మాత్రం ఆటంకం కలుగలేదని సెంట్రల్ రైల్వే కార్యాలయం తెల్పుతోంది.

బాదేపల్లి హరిజన కాలనీ శంకు స్థాపన

మహబూబ్‌నగర్, నవంబర్ 21

జడ్‌చర్ల సమితిలోని బాదేపల్లి గ్రామంలో హరిజన కాలనీకి కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య ఈ నెల 17 వ తేదీన శంకు స్థాపన చేశారు. ఇక్కడ మూడు వేల రూపాయల ఖర్చుతో పది హరిజన గృహాలను సాంఘిక సంక్షేమ శాఖ వారు నిర్మిస్తున్నారు.

వ్యవసాయ, పశు ప్రదర్శన

కొవ్వూరు, నవంబర్ 19

పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు పంచాయతీ సమితి అధ్వర్యాన బాగల్లు గ్రామంలో డిసెంబర్ 5 నుంచి 7వరకు సుబ్బారాయుడు షష్ఠి పుత్సవముల సందర్భంలో మేలా, వ్యవసాయ పశు ప్రదర్శనములూ ఏర్పాటు చేయబడినాయి.

ఉద్యోగులు - ఉద్యోగాలు

గవర్నమెంట్ ప్లాంటు ఫారాల్ ఇస్టు శ్రీ సయ్యద్ వజీరుద్దీన్ ప్రొబేషన్ మీద వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ (రిసెర్చి) గా ప్రొబేషన్ మీద నియమింప బడ్డారు.

తాత్కాలికంగా అటవీ శాఖ అసిస్టెంటు కన్సర్వేటర్‌గా పనిచేస్తున్న శ్రీ మక్కులాలి కరీంనగర్‌లో శ్రీ పి. ఇంద్రసేన్ స్థానంలో నియమింప బడ్డారు.

కరీంనగర్‌లో అటవీ శాఖ కన్సర్వేటర్‌గా ఉన్న శ్రీ ఇందర్ సేన్ అసిస్టాబాద్ డివిజన్‌లో సబ్ డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్‌గా నియమింప బడ్డారు.

శ్రీ క్వాజా గులామ్‌గౌస్ డిపార్టుమెంటల్ ఎక్స్‌ట్రాషన్ పథకం క్రింద జన్నారంలో అటవీ శాఖ అసిస్టెంటు కన్సర్వేటర్‌గా నియమింప బడ్డారు.

పశు వైద్య శాఖ అసిస్టెంట్ సర్జన్ శ్రీ జి. వి. జి. కృష్ణమూర్తి రాజేంద్ర నగర్‌లో ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషన్ శిక్షణ పథకం క్రింద తాత్కాలికంగా లెక్చరర్‌గా నియమింప బడ్డారు.

కర్నూల్‌లో తహసీల్‌దారు శ్రీ సి. వెంకటస్వామి డిప్యూటీ కలెక్టర్‌గా తాత్కాలికంగా నియమింపబడి కాళహస్తి ఎస్టేట్ మేనేజర్‌గా నియమింప బడ్డారు.

డిప్యూటీ కలెక్టర్ శ్రీ యస్.యమ్. హాదిబక్రి వరంగల్లు డిప్యూటీ కలెక్టర్‌గా నియమింప బడ్డారు.

కర్నూల్ మెడికల్ కాలేజీలో లెక్చరర్‌గా ఉన్న డాక్టర్ యల్. జి. కృష్ణమూర్తి అదే కాలేజీలో ప్రొఫెసర్‌గా నియమింప బడ్డారు.

ఉస్మానియా వైద్య కళాశాలలో లెక్చరర్ డాక్టర్ యస్. ఆర్. వి. స్వామి గాంధీ మెడికల్ కాలేజీలో లెక్చరర్‌గా నియమింప బడ్డారు.

ఉస్మానియా వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ. పాక్. సిద్దికి అదే కాలేజీలో మొదటి తరగతి ప్రొఫెసర్‌గా నియమింప బడ్డారు.

సెలవులో ఉన్న ఫస్టు గ్రేడ్ క్లర్కు శ్రీ ప్రేమనాథ మహేంద్ర తాత్కాలికంగా డిప్యూటీ రిజిస్ట్రారు, లెక్చరర్ (సహకార శాఖ) గా హైద్రాబాద్ సహకార శిక్షణ కళాశాలలో నియమింపబడ్డారు.

హైద్రాబాద్ సహకార కళాశాలలో లెక్చరర్ శ్రీ పి.వి. మోహన్, లక్సెట్టిపేట సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారుగా నియమింపబడ్డారు.

సెలవు పూర్తయిన తరువాత సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ కె. అజ్మతుల్లాఖాన్ చిత్తూరు కేంద్ర సహకార బ్యాంక్‌లో డిప్యూటీ రిజిస్ట్రారుగా నియమింపబడ్డారు.

సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ మహ్మదాలీకి 30 రోజుల సెలవు మంజూరు చేయబడింది.

శ్రీ డి. అల్ఫ్రెడ్ భాస్కర్ హైద్రాబాద్‌లోని గవర్నమెంట్ పాలిటెక్నిక్‌లో టెలి కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ సెక్షన్ ప్రధానాధ్యాపకులుగా నియమింపబడ్డారు.

రాజమండ్రి ప్రభుత్వ ఆర్టు కళాశాలలోని కామర్సు అసిస్టెంటు లెక్చరర్ శ్రీ ఎ. వెంకటేశ్వరరావు అదే కాలేజీలో లెక్చరర్‌గా నియమింప బడ్డారు.

పెంటపాడులోని ప్రభుత్వ బేసిక్ ట్రైనింగు స్కూలు హెడ్ మాస్టర్ శ్రీ బి. రామమూర్తి పల్లిపాడులోని ప్రభుత్వ బేసిక్ ట్రైనింగు స్కూలు హెడ్‌మాస్టర్‌గా సెలవుపై వెళ్ళిన శ్రీ జె. రామచంద్రదాసుస్థానే నియమింప బడ్డారు.

29-12-1959 నుంచి శ్రీ జె రామచంద్రదాసు పల్లిపాడులోని ప్రభుత్వ బేసిక్ ట్రైనింగుస్కూలు హెడ్ మాస్టర్‌గా తిరిగి నియమింప బడ్డారు.

జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటులో అసిస్టెంటు సెక్రటరీగా ఉన్న శ్రీ డి. రఘు రామ్ తాత్కాలికంగా హోమ్‌శాఖ డిప్యూటీ సెక్రటరీగా శ్రీ వి. పి. రామారావు స్థానంలో నియమింప బడ్డారు.

హోమ్‌శాఖలో డిప్యూటీ సెక్రటరీ శ్రీ వి.పి. రామారావు పబ్లిక్ వర్క్స్ శాఖలో శ్రీ టి. ప్రభాకర్ రావు స్థానే డిప్యూటీ సెక్రటరీగా నియమింప బడ్డారు.

పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు అసిస్టెంటు సెక్రటరీ శ్రీ కనయాప్రసాద్ పరిశ్రమల శాఖలో అసిస్టెంటు సెక్రటరీగా శ్రీ బి. దేవదత్తం స్థానంలో నియమింపబడ్డారు.

శ్రీ బి. దేవదత్తం శ్రీ కనయాప్రసాద్ స్థానంలో పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటులో అసిస్టెంటు సెక్రటరీగా నియమింపబడ్డారు.

పబ్లిక్ వర్క్స్ ఉపార్టుమెంటులో అసిస్టెంటు సెక్రటరీ శ్రీ జి. రామకోటేశ్వరరావు పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు (నాగార్జునసాగర్) అసిస్టెంటు సెక్రటరీగా నియమింప బడ్డారు.

ఆరోగ్యశాఖ అసిస్టెంటు సెక్రటరీ శ్రీ వై. నాగభూషణరెడ్డి శ్రీ జె రామికోటేశ్వరరావుస్థానే పబ్లిక్ వర్క్స్ శాఖ అసిస్టెంటు సెక్రటరీగా నియమింప బడ్డారు.

ఆరోగ్యశాఖ అసిస్టెంటు సెక్రటరీ శ్రీ పి. గోపాలరావు ప్లానింగ్ శాఖలో అసిస్టెంటు సెక్రటరీగా నియమింప బడ్డారు.

ప్లానింగ్ శాఖ డిప్యూటీ సెక్రటరీ శ్రీ భక్తవత్సలు నాయుడుకు 1-12-1959 నుంచి సెలవు మంజూరు చేయబడింది.

శ్రీ భక్తవత్సలు నాయుడు స్థానంలో తాత్కాలికంగా శ్రీ యస్. ఎ అబ్బాస్ ప్లానింగ్ శాఖ డిప్యూటీ సెక్రటరీగా నియమింప బడ్డారు.

ధర్మవరంలో అఫిషియేటింగ్ పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంట్ ప్రొద్దుటూరులో అఫిషియేటింగ్ డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్‌గా శ్రీ ఎస్. ఎ. హక్ స్థానే నియమింప బడ్డారు.

ప్రొద్దుటూరులోని అఫిషియేటింగ్ డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ యస్. ఎ హక్ ధర్మవరంలో అఫిషియేటింగ్ డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్‌గా నియమింప బడ్డారు.

శ్రీయుతులు జె. వి. వి. సూర్యనారాయణ, జి. నరసింహారావు, వి. వీరభద్రరావుగార్లు సుగర్ కేన్ లైజాన్ ఫారమ్‌లో ప్రొబేషన్‌మీద సూపరింటెండెంట్లుగా నియమింప బడ్డారు.

కేవలం తాత్కాలిక ప్రాతిపదికపై డాక్టర్ కె. శకుంతలాదేవి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ హెల్తునర్సింగ్‌లో హెల్త్ ఆఫీసరుగా నియమింపబడ్డారు.

వరంగల్‌లోని అసిస్టెంటు మలేరియా ఆఫీసరు శ్రీ జి. సుదర్శనరావుకు 16-11-1959 నుంచి 48 రోజులు సెలవు మంజూరు చేయబడింది.

కామారెడ్డిలోని అసిస్టెంటు మలేరియా ఆఫీసరు శ్రీ రఫీక్ అహమద్ వరంగల్‌లో శ్రీ జి. సుదర్శనరావు స్థానే అసిస్టెంట్ మలేరియా ఆఫీసరుగా నియమింపబడ్డారు.

వరంగల్ మున్సిపాలిటీ హెల్తు ఆఫీసర్ శ్రీ ఎ.ఎ ఖురేషీ కామారెడ్డిలో హెల్తు ఆఫీసర్‌గా నియమింప బడ్డారు

డిప్యూటీ కమర్షియల్ టాక్సు ఆఫీసర్ శ్రీ మొయినుద్దీన్ అలీఖాన్‌కు 28-10-1959 నుంచి మరో 33 రోజులు సెలవు పొడిగించ బడింది. సెలవు అనంతరం వరంగల్ లో డిప్యూటీ కమర్షియల్ టాక్సు ఆఫీసర్‌గా ఆయన నియమింప బడ్డారు.

ఎకౌంటెంటు జనరల్ ఆఫీసులో ఎకౌంటెంటు శ్రీ జి. యస్.వి. శాస్త్రి స్టేటు ఎలక్ట్రిసిటీ బోర్డులో చీఫ్ ఎకౌంటెంటుగా మరో సంవత్సరం పాటు నియమింప బడ్డారు.

తిరుపతి దేవస్థానం తాలూకు బాలాజీ వనంలో సాయంత్రం 6 గంటలకు సత్యనారాయణ వ్రతం జరుగుతుంది. శ్రీ పాక్. వరదాచారిగారి పూజచేయిస్తున్నారు.

సహకార సేద్యం

(పి వ పేజీ తరువాయి)

8 వేల ఎలక్ట్రిక్ పంపులుండేవి. నేడు 7 రెట్లు పెరిగినవి. అనగా 56 వేల పంపులు పనిచేస్తున్నవి. ట్రాక్టర్లు (మరనాగళ్లు) 4 వేలు మాత్రమే. ఇప్పుడు దేశంలో 21 వేల ట్రాక్టర్లున్నవి. వెనుకటికీ, యిప్పటికీ రసాయనిక ఎరువుల వాడకం గూడా ఎక్కువైంది. అమోనియాసల్ఫేట్ వినిమయం ఏడాదికి 9 లక్షల టన్నులకు పెరిగింది. ప్రణాళికా కాలంలోని యీ కృషి వలన గత 5,6 ఏండ్లలోను మన దేశంలో వరి ఎకరానికి 130 పౌనుల చొప్పున, మొక్కజొన్న 100 పౌనులచొప్పున, గోధుమ 50 పౌనులచొప్పున. పండుతున్నది. మొత్తం మీద మన ధాన్యోత్పత్తి పెరిగిందన వచ్చు. నేటి మన వంట ఉత్పత్తి 78.8 మిలియను టన్నులు.

ఐతే నానాటి పెరుగుతున్న మన దేశ జనాభా అవసరాలను గమనిస్తే యీ పెరుగుదల చాలా పరిమితమైనదే నని చెప్పవలసివుంది. మన వ్యవసాయం ఋతు పవనాల మంచి చెడ్డల మీదనే ఆధారపడివుంది. నమ్మకమైన పంటలు పండటంలేదు. నిలకడైన ధరలులేవు. సక్రమ పంపిణీ కాదు. ఇంకా విదేశాల నుంచి వచ్చే ధాన్యము దిగుమతులపైనే బ్రతకాలసి వస్తున్నది. పంటరాలుబడి గూడా చాలా తక్కువగానేవుంది. భూసారం పెరగటం లేదు. మన దేశ ప్రజలకు చాలినంత ధాన్యం అందించాలంటే, యింకెంతగానో అధికాహారోత్పత్తి చేయవలసివుంది అందుకే అనేక వ్యవసాయాభివృద్ధి పథకాలు రూపొందించుకుంటున్నాము.

ఈ భూసమస్యా పరిష్కారానికి దాను జమీందారీ, జాగీర్దారీ విధానములను రద్దు చేయుట, మధ్యదళారీలు లేకుండా ప్రభుత్వంతో రైతులకే ప్రత్యక్ష సంబంధం గలిగించుటలు, కౌలుదార్లకు రక్షణ గల్గించుట మున్నగునవి శాసనములు చేయబడినవి.

చిన్నచిన్న ముక్కలుగా నున్న ప్లాట్లను 'Conslidation of Holding' అని ఏకీకరణకు ప్రయత్నాలు జరుగుతున్నవి.

అధికాహారోత్పత్తికి సహకార వ్యవసాయ సంఘాలు అత్యంతావశ్యకమని ప్రభుత్వం గుర్తించి. వాటి నిర్మాణానికి పూనుకొనుటకు ప్రోత్సహిస్తున్నది.

ఈ భూ సంస్కరణలు, సహకార వ్యవసాయ సంఘాలు, స్టేటు ట్రేడింగ్ మొదలగు చర్యలు మనజాతీయ, ఆర్థిక వ్యవస్థకు ఎంతో ముఖ్య మైనవి. ప్రజలకొనుగోలు శక్తి, వినిమయస్థాయి పెరగాలి. నిరుద్యోగాన్ని తగ్గించాలి. అధికాహారోత్పత్తి చేయాలి. ఇవి ప్రధాన జాతీయ సమస్యలుగా దేశం ముందున్నవి.

ఇద్దరు సింహళ మంత్రుల అభిశంసన

వచ్చే శుక్రవారం పార్లమెంట్‌లో తీర్మానంపై చర్చ

కొలంబో, నవంబర్ 21

సింహళ ఆర్థికమంత్రి స్టాన్లీ డి జోయ్‌సా, న్యాయమంత్రి వాలెంటైన్ జయవిక్రమలపై ప్రతిపక్షంవారు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాలు నవంబర్ 27వ తేదీన సింహళ పార్లమెంట్‌లో చర్చకు వస్తాయి.

నవంబర్ 24 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ సమావేశాలకు ప్రేక్షకులుగా ఎవ్వరిని రానియ్యరాదనే స్పీకర్ నిర్ణయాన్ని నిరాకరిస్తూ వేరొక తీర్మానాన్నికూడా ప్రతిపక్షాలవారుపంపారు కాని ఈ తీర్మానం చర్చకు తేదీ ఇంకా నిర్ణయం కాలేదు

బండారనాయకే హత్యా నేరంతో సంబంధంవున్న వారితో శ్రీ జోయ్‌సాకు సన్నిహిత సంబంధంవుందనీ, ఆ పరిస్థితిలో ఆయనగానే మంత్రి పదవికి రాజీనామా యివ్వవుండవలసిందనీ, వారు అట్లు చేయనందున ఈ విశ్వాస రాహిత్య తీర్మానం అవసరమైందట. బండారనాయకే హత్యానందర్భం గా జరుగుతున్న దర్యాప్తుపు గురించి పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేసిన డిప్యూటీ పోలీసు యిన్‌స్పెక్టర్ జనరల్‌ను ఆ పదవిలోనే వుండనిచ్చినందుకు న్యాయమంత్రిపై అభిశంసన తీర్మానం తెచ్చారు. ఈ పోలీసు ఆఫీసర్ ఆర్థిక మంత్రి సోదరుడు.

సింహళ సముద్ధరణకు కొటేల్‌వాలా ప్రయత్నం

కొలంబో, నవంబర్ 20

సింహళ మాతృ ప్రధాన మంత్రి సర్ జాన్ కొటేల్‌వాలా ఐక్య జాతీయ వాద పక్షంతో తెరతెరువులు చేసుకున్నారు.

ఆపద్ధర్మ ప్రభుత్వం ఏర్పాటు విషయమై ప్రశ్నించగా తాము యిపుడు ఏ రాజకీయ పక్షానికీ చెందలేదనీ, న్యాయమైన, నిష్పాక్షికమైన ఎన్నికలు జరుపుట ద్వారా దేశాన్ని ఉద్ధరించేందుకు అన్ని రాజకీయ పక్షాలు తనతో సహకరిస్తే, అందుకు తాము సిద్ధమనీ వారన్నారు. దీన్ని పదవీ ప్రాకులాటగా పరిగణించరాదని వారు స్పష్టంగా చెప్పారు.



ఈ నాడు అత్యధికంగా అమ్మకమగుచున్నది

ఏజంట్లు: పటేల్ & కో, కింగ్స్‌వే, సికిందరాబాద్.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, పబ్లిక్ వర్క్స్ శాఖ-చిట్ టెండరు నోటీసు

ఈ క్రింద పేర్కొనబడిన పనులకు గాను నమోదైన ప. వ. శాఖ కంట్రాక్టర్ల నుంచి, ప్రసిద్ధ సంస్థల నుంచి సీలు వేసిన టెండర్లు కావలెను:--

క్రమ సంఖ్య	పని పేరు	కంట్రాక్టు మొత్తం	కంట్రాక్టు స్వభావం	టెండరుతో పాటు చలాను రూపంలో ఇవ్వవలసిన బయానా ధనం	టెండరు పత్రాల ఖరీదు	పని పూర్తి చేయవలసిన గడువు
1.	రాజేంద్ర నగర్ వద్ద ఇంజనీరింగ్ పరిశోధన శాఖ నిమిత్తం భవనాల నిర్మాణం. గ్రూప్ నెం. 1 (సాయిల్ మెకానిక్స్ కొరకు ఒక పరిశోధన శాల, ఫౌండేషన్ ఇంజనీరింగ్ కొరకు మరొకటి)	రూ. 1,32,500/-	పిస్ వర్క్ కె. 2 ఫారం పై	3314/-	రూ. 12.00 + అ. ప. 0.24 న పై.	పది నెలలు
2.	డిటో.....డిటో..... గ్రూప్ నెం. 2. (ఒక వర్క్ షాపు, ఒక గ్యారేజ్ యూనిటు, 13 నిపుణత గల పనివారల ఇండ్లు, 2 టైపిస్టులు-క్లర్కుల ఇండ్లు)	1,20,100/-	,,	3008/-	,,	,,
3.	డిటో.....డిటో..... గ్రూప్ నెం. 3. (మూడు పరిశోధనాధికార్ల ఇండ్లు, 5 సహాయ పరిశోధనాధికార్ల ఇండ్లు).	1,34,800/-	,,	3370/-	,,	,,
4.	డిటో.....డిటో..... గ్రూపు నెం. 4. (11 అప్పర్ వర్గ ఇండ్లు, 19 బంట్రోతుల ఇండ్లు)	రూ. 1,48,900/-	,,	3723/-	రు. 13.00 + అ.ప. 0.26 న. పై.	12 నెలలు

1. టెండర్లు 1959 డిసెంబర్ 12 వ తేదీ సా. 3-30 గం. ల వరకు స్వీకరింపబడి అదే రోజు సా. 4 గం. లకు తెరువబడుతాయి.
2. రేట్ల పట్టికలో సహా టెండరు ఫారములు 1-12-1959 తేదీ మొదలు 7-12-1959 తేదీ (అందు రోజులు కలుపుకొని) వరకు పైన అరవ నెంబరు కాలంలో పేర్కొనబడిన ఖరీదుకు విక్రయించబడతాయి. ఈ డబ్బు ఎట్టి పరిస్థితుల్లోనూ వాపసు ఇవ్వబడదు.
3. తమ ఆదాయపు పన్ను, అమ్మకపు పన్ను, క్లియరెన్సు సర్టిఫికట్లను దాఖలు చేసినట్టి కాంట్రాక్టర్లు మాత్రమే ఈ పనులకు టెండర్లు ఇచ్చుటకు అర్హులు.
4. ఈ పనులు, ప్లెయిన్, రీఇన్ ఫోర్స్ మెంట్ కాంక్రీట్ పనులలో ఇండియన్ స్టాండర్డ్స్ కోడ్ ఆఫ్ ప్రాక్టీసు ననుసరించి, ఐ, డి. ఎస్. ఎస్. ననుసరించి జరుపబడవలెను.
5. టెండర్లు ఇచ్చు సంస్థలు లోగడ అవి పూర్తి చేసిన పనుల జాబితాను ఇవ్వవలెను.

సం. సూపరింటెండింగ్ ఇంజనీర్,
ప. వ శాఖ, హెడ్‌క్వార్టర్స్ సర్కిల్, హైద్రాబాద్-పబ్లిక్.

జంటనగరాల రజక మహాసభ

హైదరాబాద్, నవంబర్ 21

జంటనగరాల రజక మహాసభ నవ 16 వ తేదీన సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయ [illegible] అధ్యక్షతన, డి. [illegible] ఎమ్మెల్యే సర్దార్ భాషా ఖాన్ వద్ద [illegible]. ఉభయ నగరాల మేయర్లు పథకు విచ్చేసి రజకుల సమస్యలు. వారి అవసరాల పట్ల సానుభూతి ప్రకటించారు.

భాషాఖాన్ వద్ద ఒటీవల కొంత కాలంగా శ్రీ మినాయ్ ప్రభృతులు రజకులకు కల్గిస్తున్న [illegible] గురించి వె[illegible] ఫిర్యాదులు పోగొట్టి [illegible] కాయమైన ప్రాతిపదికలు [illegible] సరసింపలు [illegible] కోరారు.

ఇంతేగాక రజకులకు విభిన్న పేటలలో నున్న చిన్న చిన్న ధోబీ ఖానాలు పద్దాలు చేయించాలనీ, మంచి నీటి సదుపాయం, బట్టలు ఆరవేసుకొనే స్థల సౌకర్యము కల్పించాలనీ, ఏమైనదు. బట్టలు పొడా సరసంగా [illegible] జేయాలనీ, మంచి ఆహార పద్యాలు, సరసర ధరదుకాణాల ద్వారా ధారాళంగా సప్లయి చేయించాలనీ వారు కోరారు. నికిందరాబాద్ మాజీ మేయర్ శ్రీ వెంకటేశం కూడ సభలో ప్రసంగించారు.

తర్వాత శ్రీ [illegible] స్వామి అధ్యక్షులు, ఎమ్. రామయ్య ఉపాధ్యక్షులు, చల్లా నరసింహులు ప్రధాన కార్యదర్శి, సత్యనారాయణ, వకీలయ్య సహాయ కార్యదర్శులుగా రజక సంఘ కార్య వర్గం ఏర్పాటైనది.

భారత జాతీయ మహిళా మండలి సమావేశం

లక్నో, నవంబర్ 21

అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో మహిళలు ప్రముఖ పాత్ర వహించాలని ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీ వి. వి. గిరి ఉద్బోధించారు.

భారత జాతీయ మహిళా మండలి 14 వ సమావేశాలకు నిన్నటి దినం ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో ఆయన పై విధంగా అన్నారు

సహకార సేద్యం విషయంలో పైతం మహిళలు ప్రముఖ పాత్ర వహించాలనీ, పాడి, పంటల అభివృద్ధి విషయంలో మహిళలు పురుషులతో పాటు చేయి చేయి కలిపి కృషి చేయాలనీ ఆయన అన్నారు.

ఉస్మానియా ఇంటర్, పి.యు.సి. పరీక్షా ఫలితాలు

ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు గత సెప్టెంబర్ నెలలో నిర్వహించిన ప్రీ యూనివర్సిటీ సైన్స్, హ్యూమానిటీస్, ఇంటర్, ఆర్ట్సు, సైన్స్, కామర్స్ పరీక్షా ఫలితాలు ఈ దిగువ ప్రచురించబడినవి.

ప్రీ యూనివర్సిటీ కోర్సు (సైన్స్)

ప్రథమ శ్రేణి

మెరిట్ క్రమం

650 691 543 608 721.

ద్వితీయ శ్రేణి

3 5 7 10 13 30 33 36 48
85 88 125 26 27 29 55 212
15 31 301 07 36 39 436 37
509 545 593 542 544 547 548
549 550 551 553 566 568 569
579 580 583 592 594 598 600
601 602 604 606 628 629 632
633 634 640 641 642 644 652
656 678 692 695 699 700 703
720 728 739 743 744 806 818
822 867 908 931 934 936 944
979 991 994.

ఉత్తీర్ణులు

ఈ దిగువ అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు:

1 4 8 9 11 17 18 20 22 28
24 28 29 34 38 42 45 49 51
53 54 107 109 110 131 158
199 204 217 219 222 224 229
234 236 242 248 251 253 274
277 282 283 287 298 299 291
293 295 298 299 302 306 310
394 402 419 424 425 430 441
442 445 458 459 494 518 537
545 559 564 565 571 581 583
586 587 589 593 605 607 630
646 647 654 655 669 678 690
691 693 694 704 705 706 722
734 740 742 781 783 791 800
803 805 807 814 816 820 826
827 831 862 869 895 912 925
932 933 943 932.

ఈ దిగువ అభ్యర్థులు పరీక్ష పూర్తి చేశారు:

15 16 60 63 69 70 71 73
118 119 120 121 122 123 124
171 183 185 187 193 196 208
258 267 268 269 270 318 314
316 3 9 320 323 324 325 328
328 331 333 334 335 355 356
361 369 337 374 375 376 377
378 380 381 383 384 385 386
387 388 390 414 415 447 45
454 455 461 467 496 501 502
505 507 5 8 5 7 541 612 621
624 663 664 665 666 667 676
677 707 708 758 762 769 772
773 775 776 777 778 839 84
841 843 846 848 849 850 879
882 903 920 821 922 940 941
950 956 960 963 982 993 995
998 999

ప్రీ యూనివర్సిటీ [హ్యూమానిటీస్]

ప్రథమ శ్రేణి

1348 మాత్రమే.

ద్వితీయ శ్రేణి

1086 352 649 57 59 62 775
828 29 54 66 67 905 13 14
28 43.

ఉత్తీర్ణులు

1017 90 95 104 54 56 57
219 24 25 351 58 59 67 72
462 68 508 11 639 54 66 815
23 25 26 27 30 55 59 65 98
901 02 04 06 11 16 17 19 59

ఈ దిగువ అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు:

1025 30 35 36 39 41 43 44
47 48 51 53 54 55 56 61 62
64 65 71 72 73 74 75 76 77
78 79 83 84.

106 09 13 14 15 19 20 22
24 26 29 36 48 72 74 75 76
77 78 81 82 85 88 89 91 93
94 99.

2 3 09 10 11 13 17 31 32
39 42 44 45 47 84.

304 05 06 08 09 13 14 2
22 24 31 32 34 36 40 75 82
83 85 86 92 94.

402 05 08 09 15 16 17 21
22 23 25 28 32 33 34 35 37
38 40 45 46 47 48 49 50 51
52 55 56 57 58 69 73 74 75
76 77 79 80 81 83 85 90 94
95 96 97 99.

500 02 19 23 24 30 31 32
33 34 38 39 40 41 42 44 45
48 52 53 60 71 75 78 81 83
84 89 94 95 96.

601 02 03 04 06 13 21 23
75 77 78 83 84 85 88 89 90
91 93 94 95 96 97.

705 06 24 30 36 41 45 59
64 70 63 86 89 93 95 98 99

800 05 06 12 14 18 32 34
35 36 39 41 44 45 78 81 86
89 92 93 95.

923 29 30 31 32 34 37 38
39 44 46 47 49 50 51 53
55 58.

ఇంటర్ [సైన్స్]

ద్వితీయ శ్రేణి

40 162 192.

తృతీయ శ్రేణి

30 31 139 153 237 266 271.

ఈ దిగువ అభ్యర్థులు పరీక్ష పూర్తి చేశారు:

8 9 12 14 15 18 19 22 23
25 28 29 44 48 52 53 54 64
69 70 71 73 83 89 90 98 103
104 112 115 116 117 119 123
135 146 175 177 180 182 184
185 187 214 215 217 219 223
229 230 231 232 243 241 245
248 250 254 261 265 278.

ఇంటర్ [ఆర్ట్స్]

ద్వితీయ శ్రేణి

464 576 629

తృతీయ శ్రేణి

105 220 222 327 468.

ఈ దిగువ అభ్యర్థులు పరీక్ష పూర్తి చేశారు:

342 351 352 362 364 368
374 375 381 382 388 391 392
396 397 398 401 402 408 412
416 422 439 441 445 457 458
459 460 462 463 496 497 503
504 510 511 517 519 520 521
522 524 545 551 552 555 556
578 601 611 619 622 624 625
644 692

ఇంటర్ [కామర్స్]

ఈ దిగువ అభ్యర్థులు పరీక్ష పూర్తి చేశారు:

707 713 718 726 727.

విద్యావార్తలు

శ్రీ కె. కుమారన్ అధ్యక్షతన హైదరాబాద్ విశ్వవిద్యాలయ సమీప భారతీయ కళా మందిర సంఘాన్ని పునర్నిర్మాణం చెయ్యడానికి నిర్వాహకులు వారు శ్రీమతి కమలాదేవి సమావేశ కర్తగా నియమించారు. కుమారి వీణాధరి, కుమారి తిలకం, మహేశ్ కుమార్, కె. యస్. ఆనంద ప్రభృతులు సమావేశం లో పాల్గొన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల సంస్కృత భాషా సమితివారు గురువారం నాడు కాళిదాసు జయంతి జరిపారు. డాక్టర్ అయోధ్యా ప్రసాద్ శర్మ, మిస్ నళినీ పరాడ్కర్ గారలు ప్రసంగించారు.

* * *

యూరప్ దేశాలలో వైద్య విద్యా విభాగాల తీరును తెలుసుకొనేందుకు వివిధ దేశాలలో రాక్ ఫెల్లర్ స్కాలర్షిప్ పర్యటన చేసి, ఆంధ్రప్రదేశ్ వైద్య శాఖా డైరెక్టర్ శ్రీ కె. యస్. రావు తిరిగి వచ్చారు. జపాన్ లో సంతాన నిరోధ కృషి చురుకుగా సాగుతున్న ఫలితంగా జననములు వెయ్యికి 19 నుండి 13 కు తగ్గాయని వారన్నారు. జపాన్ లో కడుపులు తీసివేయించుకోవటం న్యాయబద్ధమే అయినా, ఆ పద్ధతిని నిరుత్సాహ పరుస్తున్నారనీ, ఇతర మార్గాల ద్వారా కుటుంబ నియంత్రణను ప్రవేశ పెట్టారనీ వారన్నారు.

* * *

బాలనేరస్తుల సౌకర్యార్థం మూడవ ప్రణాళికలో 60 లక్షల స్కీములు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశీలనలో ఉన్నాయి.

జాతి నిర్మాతగా ఉపాధ్యాయుని గౌరవించాలి

ఉపాధ్యాయ దినోత్సవ ప్రసంగాలు

హైద్రాబాద్, నవంబర్ 21

ఆంధ్రదేశ మాధ్యమిక పాఠశాలలో "టీచర్స్ చార్టర్ డే" సందర్భంలో నిన్న సాయంత్రం (20 వ తేదీ) జరిగిన జంటనగరాల ఉపాధ్యాయుల సమావేశంలో, జాతి నిర్మాతగా ఉపాధ్యాయుని గౌరవించ వలసిందనీ, సమాజంలో అతనికి గౌరవస్థానం లభింపజేయవలసిందనీ, పొట్టనింపుకోవటానికి అన్నం పెట్టక- పున్నెపుమాటలవల్ల ప్రయోజనంలేదని పలువురు ప్రముఖులు ప్రసంగించారు. ప్రభుత్వోపాధ్యాయ సంఘ నగర శాఖాధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి నగర శాఖాధ్యక్షులైన శ్రీ వి. జే సు దాసు అధ్యక్షత వహించారు-సభికులకు స్వాగతం చేస్తూ నగర శాఖా కార్యదర్శి శ్రీ సంజీవరావుగారు ప్రపంచ మంతటా ఈ నాడు ఎదుర్కొంటున్న "టీచర్స్ చార్టర్ డే" ప్రాముఖ్యాన్ని వెల్లడించారు.

సభలో శ్రీ గోపాల్ రావు ఎర్రోజేగారు "జాతి నిర్మాత"గా ఉపాధ్యాయుని పాత్ర నుగ్గడిస్తూ ఇతరులు గౌరవించడానికి పూర్వం ఉపాధ్యాయుడు తన్ను తాను గౌరవించుకోవలెనని తన వృత్తి పవిత్ర వృత్తియనీ, తానుచేసే కార్యం ఉదాత్త మైందనీ తన విశ్వాసాన్ని దృఢం చేసుకోవాలని కోరారు. ఉపాధ్యాయుని ఆర్థిక పరిస్థితి బాగుచేయాలనీ, సమాజంలో అతనికి సముచిత స్థానమివ్వాలనీ ఈనాడు జనాభా ప్రాయం పెరుగుతున్నదనీ చెప్పారు. రెండవ ప్రణాళిక ముగించుకొంటూ మూడవ ప్రణాళిక కనుచూపు మేరలో పెట్టుకొన్న ఈ సమయంలో మూడవ ప్రణాళికలో రాష్ట్ర విద్యాభివృద్ధికై కేటాయించ దలచుకొన్న 35 కోట్లలో ఉపాధ్యాయుని భాగమేదో ప్రశాంతంగా ఆలోచించి, నిర్మాణాత్మకమైన సూచనలు చేయవలసిందిగా ఉపాధ్యాయులని కోరారు. లక్షలాదిగా పాఠశాలలలో చేరబోయే పిల్లలకు బోధించడానికై కావలసిన లక్షలాది ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యను, వారి వృత్తి యోగ్యతా సమస్యను కలిసముల్లైనా, తమంతమే పరిష్కారం చేసే మార్గాలన్వేషించాలని, లేకుంటే సమస్య చాలా క్లిష్టం కాగలదని ఎర్రోజేగారు అన్నారు. యోగ్యులైన వారిని, అధిక విద్యావంతులను వృత్తిలోనికి ఆకర్షించేటట్టుగా ప్రయత్నిస్తేకే తప్ప విద్యా ప్రమాణాలు పెరగవన్నారు.

లొంబాయి, మరియు ఇతర రాష్ట్రాలలో జరుపబడిన కొన్ని సర్వేల ఫలితాలను చెబుతూ, శ్రీ ఎర్రోజేగారు ఉపాధ్యాయ వృత్తి అంటే గౌరవలేనిదనీ, వృత్తిలో ఉన్న వారు కూడా మాటికి ఎన్నో పార్టు పేరే ఉద్యోగం లేక వచ్చిన వారే కాని వృత్తిపై అభిమానించి వచ్చిన వారుకారు. ఉపాధ్యాయ వృత్తి యెడ వైఖరి మారాలి అంటే వృత్తిని ఆదర్శవంతం చేయాలని ఆయన పునరుద్ఘాటించారు.

తర్వాత ప్రసంగించిన శ్రీ అత్తాపు రామానుయం. ఎల్. సి. గారు 25 [illegible] ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నప్పుడు పరిస్థితి ఉండిందో ఈ నాడు గూడా ఉపాధ్యాయులా స్థితిలోనే ఉన్నారన్నారు. పొట్టనింపుకోవడానికి అన్నం పెట్టాలి కాని పున్నెపుమాటలు, పెద్ద సిద్ధాంతాలు చెప్పితే లాభం లేదన్నారు. ఉపాధ్యాయుని ఆర్థిక స్థితి బాగుపడనంత వరకు సంఘం బాగు పడదు. ఏ విద్యావిధానం కూడా విజయవంతంగా అమలు జరుగదు అని అతావుర్రహమాన్ గారు నొక్కి చెప్పారు. విద్యా సంబంధమైన విషయాలన్నింటిలో ఉపాధ్యాయుల సలహా తీసుకొనడం కూడా అవసరమన్నారు.

సే కమిటీ సిఫారసుల ప్రస్తావిస్తూ అయినా వాటి వల్ల తెలంగాణా ఉపాధ్యాయులకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు – అయినా ధైర్యంతో, ఓర్పుతో, ఉదాత్తమైన ప్రవర్తనతో ఉపాధ్యాయులు మెలగడం అత్యంత హర్షణీయ మన్నారు

తదనంతరం శ్రీ వి పి. రాఘవాచారి గారు మాట్లాడుతూ హక్కులు దానధర్మాలుగా ఎవ్వరూ పొందలేదనీ, పోరాడి సంపాదించాలనీ, కనుక ఉపాధ్యాయులుకూడా కృత ప్రతిజ్ఞులై తమ హక్కులను సాధించుకోవాలని, తమ కర్తవ్యాన్ని నెరవేర్చుకోవాలనీ అన్నారు. శ్రీ పహారెయార్ కాపూసీజీ గారు కూడా ప్రసంగించారు.

ప్రభుత్వోపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ హామన్ రావు అంజుర్లీ గారు "టీచర్స్ చార్టర్"లోని ఉపాధ్యాయుల హక్కులను, బాధ్యతలను ప్రకటించారు. సభాధ్యక్షులు శ్రీ జేసుదాసు ప్రమాణ స్వీకారం చదువగా, ఉపాధ్యాయులందరూ లేచి నిలుచుండి ప్రమాణ స్వీకారం చేసారు.

ఆంధ్ర, చిత్రా పాఠశాల విద్యార్థులు, కొందరుపాధ్యాయులూ సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు.

శ్రీ సంజీవరావు వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

Edited by K. S. Subrahmanyam, published by Smt. Sita Yudhvir, and printed at the Janatha Trust Press, Gandhi Bhavan, Mukaramjahi Road, Hyderabad.

విదేశాలలో అతిగా రుణ సేకరణ

దేశ క్షేమం దృష్ట్యా మంచిది కాదని రాజాజీ హెచ్చరిక

తిరుచిరపల్లి, నవంబర్ 21

విదేశాలలో అప్పులుచేయడం ఇండియా మానివేయవలసిన సమయం వచ్చేసిందనీ, దేశ క్షేమం దృష్ట్యా ఇది అత్యవసరమనీ స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ సి. రాజగోపాలాచారి అన్నారు.

విదేశీ రుణాలు తేలికగా చెల్లించే స్థితిలో ఇండియా లేదనీ, బంగారం, డాలరు, స్టెర్లింగ్ రూపంలో ఇండియా విదేశీ అప్పులు చెల్లించ లేదనీ రాజాజీ అన్నారు.

తిరుచిరపల్లి జిల్లా స్వతంత్ర పార్టీ మహాసభలో ప్రసంగిస్తూ ఇంకా రాజాజీ ఇలా అన్నారు:

"ఆనకట్టలు, సాగర్‌లు, ఇతర ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే ఆదాయానికి మించి ప్రభుత్వం ఖర్చు చేసింది. దీనికి దేశంలోను, బయట కూడా విశేషంగా అప్పుచేయవలసి వచ్చింది. దీనివల్ల రూపాయి విలువతగ్గి ద్రవ్యోల్బణం హెచ్చిన కారణంగా వస్తువుల ధరలు పెరుగుతున్నాయి."

స్వతంత్ర పార్టీ వ్యక్తి స్వామ్య స్వాతంత్ర్యాలకు పాటు పడుతుందనీ, అది ఏ ఒక కులమునకు సంబంధించిన పార్టీ కాదని, అన్ని కులాలు, అన్ని మతాల వారి పార్టీయనీ అన్నారు.

అదే సభలో ప్రసంగిస్తూ బంజరు భూములను భూ మి లేని పేదరైతు కూలీలకు పట్టాలిచ్చాలని ఆచార్య రంగా అన్నారు. సభలో జిల్లా తరపున 12 వేల రూపాయల నిధిని రాజాజీకి సమర్పించారు.

న్యాయవేత్తల కమిటీ విజ్ఞప్తి

కేరళ ప్రభుత్వం నిరాకరణ

త్రివేండ్రం, నవంబర్ 21

కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వ ప్రవర్తనపై విచారణ జరపటానికి ఏర్పడిన న్యాయవేత్తల కమిటీ కొన్ని పత్రాలు తమ పరిశీలనకు ఇవ్వాలని కోరగా కేరళ ప్రభుత్వంనిరాకరించినది.

ఈ విషయం కేరళ గవర్నర్ సలహాదారు శ్రీ పి. వి. ఆర్. రావు తెలియజేశారు. ఈ కమిటీ గత వారం రోజులుగా రాష్ట్రంలో పర్యటిస్తున్నది

ఉంపుడుకత్తె శీలాన్ని శంకించి హత్య

నిజామాబాద్, నవంబర్ 21

లత్మన్న అనే వ్యక్తి సికింద్రాపూర్ (ఆర్మూర్ తాలూకా) గ్రామంలో గత 17 వ తేదీన ఉంపుడు కత్తె రాజి అనే ఆమె శీలాన్ని శంకించి హత్య చేశాడు. లత్మన్నను పోలీసులు అరెస్టు చేశారు.

బండారనాయకే హత్య దర్యాప్తు

ఇప్పటికి ఎనిమిది మంది అరెస్టు

కొలంబో, నవంబర్ 21

సింహళ ప్రధాని బండార నాయకే హత్య సందర్భంగా ఈ వేళ ఎనిమిదవ వానిని అనుమానంపై అరెస్టు చేశారు. ఇతనితో సహా అరెస్టయిన అనుమానితులందరినీ నవంబర్ 30 వరకుకోర్టు రిమాండు యిచ్చింది. కొత్తగా నేడు అరెస్టయిన అనూరాడి సిల్వామోటరు మెకానిక్కు ఈ కేసులో అరెస్టయిన మరొక నిందితునితో యీతనికి సన్నిహిత సంబంధం వున్నదట. బండారనాయకే హత్యకు సంబంధించి పోలీసులకు వివరాలిస్తానని ముందు పోలీసులకు తెల్పాడట.

నెహ్రూ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

దేశ ప్రయోజనాలకు స్వతంత్రపార్టీ హానికరమనీ, స్వతంత్ర పార్టీ నాయకులకు కించెత్తు ఆలోచన కూడా ఉన్నట్టు కనిపించటం లేదనీ ఆయన అన్నారు. స్వతంత్ర పార్టీ నాయకులను వ్యక్తిగతంగా విమర్శించటం లేదనీ, పార్టీ కార్యక్రమమే తనకు ఆశ్చర్యం కలిగిస్తున్నదనీ ఆయన అన్నారు.

దేశ స్వాతంత్ర్యాన్ని రక్షించుకొనటానికి భారీ పరిశ్రమలు ఎంతైనా అవసరమనీ, ముఖ్యంగా సైనాదాడుల ప్రమాదం దృష్ట్యా ఇది తప్పదనీ ఆయన అన్నారు.

"వర్తమాన కాలంలో యుద్ధాలు అధునాతనాయుధాలతో జరుగుతున్నాయి, మనం ఇట్టి ఆయుధాలను ఉత్పత్తి చేసుకొనలేక, ఇతర దేశాలపై ఆధారపడవలసిన పక్షంలో విదేశాలకు మనం పెద్ద ప్రతిఫలాలుముట్ట చెప్పవలసి ఉంటుంది ఇందువల్ల మనభారీ పరిశ్రమలను త్వరితగతిని అభివృద్ధిచేసుకొన వలసిన అవసరం స్పష్టమౌతున్నది" అని ఆయన అన్నారు.

భవిష్యత్తులో దేశసుఖం సంపదలతులతూగటానికిగాను ప్రజలు ఇప్పుడు కొద్దిగా త్యాగం చేయటానికి సిద్ధపడాలని ఆయన అన్నారు.

బాద్గునిలో దొంగతనం

నిజామాబాద్, నవంబర్ 22

ఆర్మూర్ తాలూకాలోని కొండాపురం పోలీస్ స్టేషన్ క్రింద నున్న బాద్గుని గ్రామంలో గత 15వ తేదీ రాత్రి కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు నర్సింలు అనే అతని ఇంట్లో ప్రవేశించి సుమారు 600 రూపాయలు విలువ చేసే నగలు అపహరించినట్లు తెలుస్తున్నది. ఆర్మూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దర్యాప్తులు జరుపుతున్నారు.

ఆదిమ జాతుల సముద్ధరణ

రాష్ట్రపతి ఉద్బోధ

పాలకొల్లు, నవంబర్ 20

గజరలుల్లాంటి ఆదిమ జాతులవారికి ఓటింగ్ హక్కు ఇవ్వాలని రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ అఖిలభారత తృతీయ గజరజాతి మహాసభను ప్రారంభిస్తూ అన్నారు.

ఆదిమజాతుల జనాభా లెక్కల సేకరణకు హిమాచల్ ప్రదేశ్ పూనుకున్నది. గుజరులు అనాగరిక జీవితాన్ని వీడి సభ్య ప్రపంచంలో సముచిత స్థానాన్ని అలంకరించాలని రాష్ట్రపతి ఆశించారు. ఈ సభకు కేంద్రజఢ్రికమంత్రి మొరార్జీ దేశాయి అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీ ఢేబర్, పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్ గారలు గూడా సభలో ఉపన్యసించారు.

అశోక్ మెహతా ప్రకటన

(1వ పేజీ తరువాయి)

అని ఆయన అన్నారు ఈ విధంగా నరు పటాలలో చైనా వారు ప్యాంగ్ వరి వద్ద, జాంగాంగ్ సరస్సు వద్ద సరిహద్దు రేఖను మరకు నష్టకరంగా మార్చారు అని ఆయన అన్నారు.

భారత గస్తీ దళాలను అనేక సార్లు, అనేక ప్రాంతాలలో అరెస్టు చేశారు, వారిపై దాడిజరిపారు, నిర్బంధించారు, తరకు చంపేశారు కాని భారత భూభాగంపై హాయిగా మీ కార్లు కొడుతున్న చైనీస్ సిపాయిని ఒక్కడినైనా, ఒక్కసారైనా, ఒక చోటైనా ఇండియా ఎరికించటం కాని, బెదిరించటం కాని, నిర్బంధించటం గాని చేయ లేదు అని ఆయన అన్నారు.

టిబెట్‌లో భారతీయుల పట్ల ప్రదర్శించబడుతున్న అమర్యాదను గురించి ప్రస్తావిస్తూ శ్రీ మెహతా ఇలా అన్నారు: అవకాశం దొరికినప్పుడల్లా భారత దేశాన్ని కించ పరచటానికి, మనం, మన హక్కులను సైతం రక్షించుకోలేనంత బలహీనులమని ఎత్తిపొడవటానికి ప్రయత్నాలు ఒరుగుతున్నాయి ఇదంతా చైనా గొప్పతనాన్ని సూచించటానికి కాదు, ప్రజాస్వామిక పద్ధతులకన్నా కమ్యూనిస్టు పద్ధతులు శక్తివంతమైనవని చూపటానికి జరుగుతున్నది.

"భారత కమ్యూనిస్టులకు చైనా పట్ల ఇండియా కైకన్న ఎక్కువ ప్రేమ ఉండనవచ్చు, లేకపోనవచ్చు. కాని మన ప్రజాస్వామ్యంపై ఒక నిర్ణీత పద్ధతి ప్రకారం దేయబడుతున్న ఒత్తిడిలో వారెప్పుడూ దురాక్రమణదారుని పక్షమేననటంలో సందేహంలేదు.

"సరిహద్దు సంఘర్షణల నుంచి దేశంలోని మితవాద పక్షాల వైపు కమ్యూనిస్టులు ప్రజల దృష్టిని మళ్ళించటానికి ప్రయత్నించటం ఊరకనే చేసిన పనికాదు."

న్యూఢిల్లీ, నవంబర్ 22

పరిశ్రమలు, వాణిజ్య పరిశోధనాలయాలు, ప్రభుత్వ శాఖలకు చెందిన 850 మంది ప్రతినిధులు వచ్చే డిసెంబర్ నెల 27 వ తేదీన హైద్రాబాద్‌లో జరిగే భారత ప్రమాణీకరణ వ్యవహారాల సభలో పాల్గొంటారు.

విజయవంతమైన 6 వ సంయుక్త వారం!

సాహితీ ఆర్ట్సు వారి

బండ రాముడు

ఎన్.టి. రామారావు, సావిత్రి, హేమలత, సూర్యకాంతం, రాజనాల, రాజేశ్వరి, పేకేటి, రమణారెడ్డి, చదలవాడ, నాగయ్య, రేలంగి.

కమల్-హైద్రాబాద్
చిత్ర-సికిందరాబాద్
లక్ష్మి-వరంగల్

(Nima) – పూర్ణా రిలీజ్ –

నేడే చూడండి! నేడే చూడండి!!

శ్రీ సారథి స్టూడియోస్ వారి

భాగ్యదేవత

దర్శకుడు: [illegible]

నటీనటులు: సావిత్రి, రాజసులోచన, సూర్యకాంతం, జగ్గయ్య, రేలంగి, బాలయ్య.

సంగీతం: వేణు స్టూడియో: శ్రీ సారథి, హైద్రాబాద్

దీపక్-హైద్రాబాద్ ప్యారడైజ్-సికింద్రాబాద్

శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్-వరంగల్

ఆటల సమయాలు: 6-00, 9-30.

— నవంబర్ 8 రిలీజ్ —

నేడే చూడండి! నేడే చూడండి!!

పద్మినీ పిక్చర్స్ వారి

సెబాష్ పిల్లా!

శివాజీగణేశన్, చంద్రబాబు, ఎస్. వి. రంగారావు, వి. ఆర్. పంతులు, కుసుమకుమారి, వి. సరోజాదేవి

సాగర్ - హైదరాబాద్

ఆటల సమయాలు: 6-00, 9-30

మోహన్ నిజామాబాద్ రామా వరంగల్

తర్వాత చిత్రం: మనోహర్-సికిందరాబాద్

[Trupix] — విజయ రిలీజ్ —

శ్రీరామదాసు మోటార్ ట్రాన్స్‌పోర్ట్

(ప్రయివేట్) లిమిటెడ్, కాకినాడ

రెగ్యులర్

పార్సిల్ లారీ సర్వీసు

హైదరాబాద్ నుంచి కటక్

(ఆంధ్ర) (ఒరిస్సా)

ప్రస్తుతము ఆంధ్రా, ఒరిస్సా రాష్ట్రాముల యందలి నలుబది ఆరు ముఖ్య వ్యాపార కేంద్రములతో కటక్ నుండి విజయవాడ వరకు నడుపబడుచున్న మా పార్సిల్ లారీ సర్వీసు, మా కాంతాదారులు, శ్రేయోభిలాషులు, అభిమానుల ప్రోత్సాహముచే 20-11-1959 తేదీ నుంచి ఈ దిగువ సూచించిన మరి నాలుగు ముఖ్య కేంద్రములతో ఆంధ్ర ముఖ్య పట్టణమగు హైదరాబాద్ వరకు నడుపబడునని ఆనందముతో తెలియజేయుచున్నాము:

1. హైదరాబాద్ (బేగంబజార్, ఫోన్ నెం: 4933)
2. సికింద్రాబాద్ (న్యూ జనరల్ బజార్, చిత్రా సినీమా వద్ద)
3. సూర్యాపేట (ట్రంకు రోడ్డు, పోస్టాఫీసు ఎదురుగా)
4. జగ్గయ్యపేట (వెంకటేశ్వరస్వామి వీధి, నేతాజీ చౌక్)

వివరములు మా అన్ని పార్సిల్ ఆఫీసులలో దొరుకును.